Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 134, పేజీలు - 08

శుక్రవారం, ఆగష్టు 4, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## ఫ్యామిలీతో మోదీని కలిసిన బండి

- ఇది లైఫ్ టైమ్ గిఫ్ట్ అంటూ ట్వీట్



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ప్రధాని మంత్రి నరేంద్ర మోదీని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ తన కుటుంబ సభ్యులతో కలిసి గురువారం కలిశారు. కాసేపు వీరు కలిసి సరదాగా ముచ్చటించారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తర్వాత తొలిసారి ప్రధాని మోదీని కలిశారు. ఈ సందర్భంగానే బండి సంజయ్ పార్టీకి అందించిన సేవలను గుర్తు చేశారు. బండి సంజయ్ వల్లే పార్టీలో కొత్త జోష్ కనిపిస్తోందని అలాగే చాలా మంది బీజేపీలోకి వచ్చేందుకు తెగ ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు. ఈక్రమంలోనే బండిని అభినందించారు. రాబోయే ఎన్నికల్లో

6లో

# అసెంబ్లీ సమావేశాలు రోజులే 3

- ప్రభుత్వం వెల్లడి
- బీఏసీకి పిలవకపోవడంపై ఈటల ఆగ్రహం



హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ సమావేశాల తొలిరోజు సభలు వాయిదా పడ్డ అనంతరం బీఏసీ సమావేశం జరిగింది. శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఈ బీఏసీ సమావేశం జరగ్గా.. అధికార పార్టీ నుంచి డిప్యూటీ స్పీకర్ పద్మారావు, కొంత మంది మంత్రులు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ నుంచి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మజ్లిస్ తరపున ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ పాల్గొన్నారు. బీజేపీ నుంచి ఎవరిని ఆహ్వానించలేదు. అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, ఎన్నిరోజులు నిర్వహించాలి అనే అంశంపై వివిధ పార్టీలు తమ అభిప్రాయాలను వెల్లడించాయి. అయితే, మూడు రోజుల పాటే నిర్వహిస్తామని ఈ భేటీలో ప్రభుత్వం

6లో



## సామూహిక ఖననానికి తాత్కాలిక బ్రేక్

- జాతుల వైరంతో అట్టుడుకుతోన్న మణిపూర్
- సామూహిక అంత్యక్రియలకు సిద్ధమైన బాధితులు
- హెూం శాఖతో బుధవారం రాత్రి నుంచి సుదీర్ఘ చర్చలు

ఇంఫాల్ (ప్రశ్న న్యూస్) మణిపూర్‌లో మూడు నెలలుగా జాతుల మధ్య సాగుతోన్న ఘర్షణల్లో ప్రాణాలు కోల్పోయిన గిరిజన బాధితుల సామూహిక అంత్యక్రియల కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. గురువారం కేంద్ర హెూం మంత్రిత్వ శాఖతో జరిగిన చర్చల అనంతరం సమాధి కార్యక్రమం వాయిదా వేసినట్టు ఆదివాసీ గిరిజన సంఘం ప్రకటించింది. ఈ కార్యక్రమం నేపథ్యంలో అంతకు ముందు చురాచంద్‌పూర్, బిష్ణుపూర్ జిల్లాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. బుధవారం రాత్రి నుంచి ఉదయం 4 గంటలపాటు సుదీర్ఘ సమావేశాన్ని నిర్వహించాం హెూమ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మమ్మల్ని మరో ఐదు రోజులు

6లో

## కరవుసీమలో సిరులు

- కియా ప్లాంట్ వద్ద సెల్ఫీ, వైసీపీకి ఛాలెంజ్

- రాయలసీమలో చంద్రబాబు పర్యటన
- ఉమ్మడి అనంతపురం జిల్లాలో కియా పరిశ్రమను సందర్శించిన టీడీపీ అధినేత
- అనంతపురం జిల్లాకు వైసీపీ ప్రభుత్వం ఎన్ని పరిశ్రమలు తెచ్చిందో చెప్పాలని సవాల్
- కరవు నేలపై కియాతో ప్రభంజనం సృష్టించామని వ్యాఖ్య



అనంతపురం (ప్రశ్న న్యూస్) రాయలసీమ పర్యటనలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు కియా మోటర్స్ పరిశ్రమ వద్దకు వెళ్లారు. పెనుకొండ కియా కార్ల కర్మాగారం వద్ద చంద్రబాబు సెల్ఫీ తీసుకొని సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ కరవు నేలపై ఎవరైనా కియా పరిశ్రమను ఊహించారా? అని చంద్రబాబు అడిగారు. అనంతపురం జిల్లాపై తనకున్న ప్రేమతోనే

6లో

## భేటీ వెనుక మతలబేంటీ.?


- అసెంబ్లీలో జగ్గారెడ్డి, మంత్రి కేటీఆర్‌కు మధ్య సరదా సంభాషణ
- కేటీఆర్ ఛాంబర్‌లో ప్రత్యేకంగా భేటీ అయిన జగ్గారెడ్డి
- దీంతో మళ్లీ తెరపైకి జగ్గారెడ్డి పార్టీ మార్పు చర్చ

6లో



## జగన్‌కు సర్కార్‌కు ఎదురుదెబ్బ

- అమరావతిలో ఇళ్ల నిర్మాణంపై హైకోర్టు స్టే




అమరావతి (ప్రశ్న న్యూస్) అమరావతిలో ఆర్ 5 జోన్ ఇళ్ల నిర్మాణంపై హైకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. అమరావతిలోని ఆర్5 జోన్‌లో ఇళ్ల నిర్మాణంపై హైకోర్టు స్టే ఇచ్చింది. రాజధాని ప్రాంత రైతు సంక్షేమ సంఘాలు, రాయపూడి దళిత బహుజన సంక్షేమ సంఘాలు వేసిన పిటిషన్ విచారించిన త్రిసభ్య ధర్మాసనం ఇళ్ల నిర్మాణంపై స్టే ఇచ్చింది. ప్రభుత్వం ఇక్కడ వివిధ వర్గాలకు ఇళ్లు కట్టించేందుకు 1402 ఎకరాలు కేటాయించింది. ఇందులో గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన వారిని లబ్ధిదారులుగా చేసింది. దీనిపైనే అమరావతి రైతులు పోరాటం చేస్తున్నారు. మాస్టర్ ప్లాన్ మార్చడం చట్ట విరుద్ధమని వారు వాదిస్తున్నారు.

### హైకోర్టు తీర్పులో కీలక అంశాలు

హైకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పులో కీలక అంశాలు ఉన్నాయి. అమరావతి ఆర్5 జోన్‌లో చేపట్టే ఇళ్ల నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని ఏపీ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. సుప్రీం ఉత్తర్వుల ప్రకారం పేదలకు ఇస్తున్న పట్టాలు అంతిమ తీర్పునకు లోబడి ఉంటాయని హైకోర్టు ధర్మాసనం గుర్తు చేసింది. స్థలం ఇవ్వడానికి మాత్రమే అనుమతి గానీ కట్టడానికి కాదనిస్పష్టం చేసింది. అదే సమయంలో

6లో

## దోస్తులు.. దోస్తులే

- ఏ పార్టీలో ఉన్నాసరే

- తెలంగాణ అసెంబ్లీలో ఆసక్తికర సన్నివేశం
- ఈటలను ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్న కేటీఆర్
- ఇది రెండోసారి కావటం ఆసక్తికరం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ఆసక్తికర సన్నివేశాలు చోటుచేసుకున్నాయి. గురువారం ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ క్రమంలోనే రోజూ మీడియాలో పరస్పరం విమర్శలు చేసుకునే పలువురు నేతలు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ నేపథ్యంలోనే

6లో



## తెలంగాణ రైతు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం

- 44 వేల మంది రైతుల ఖాతాల్లోకి నగదు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో రైతుల రుణమాఫీ ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభమైంది. రుణమాఫీ చెల్లింపులకు ఆర్థిక శాఖ నుంచి రూ. 167.59 కోట్లు విడుదలయ్యాయి. రూ. 37 వేల నుంచి రూ. 41 వేల మధ్య ఉన్న రైతుల రుణాలు మాఫీ అయ్యాయి. దీంతో 44,870 మంది రైతులకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి తెలంగాణ రైతుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రుణమాఫీపై

6లో

## సాయన్న నాకు చాలా ఆత్మీయుడు

- అసెంబ్లీలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టిన కేసీఆర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మొదటి రోజున ఇటీవల మరణించిన ఎమ్మెల్యే సాయన్నకు నివాళి అర్పించింది. ఈ సందర్భంగా సభ్యులంతా సాయన్న సేవలను గుర్తు చేసుకున్నారు. సాయన్న మృతి పట్ల సంతాప తీర్మానాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ సాయన్నతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. చాలా ఏళ్లు రాజకీయాల్లో ఉన్న సాయన్న వివిధ హెూదాల్లో

6లో

## కోకాపేటలో ఎకరం రూ.100 కోట్లు

- నియోపోలిస్ ఫేజ్-2లో ప్లాట్ నెంబర్ 6, 7 , 8 , 9లలో వేలం
- ప్లాట్ నెంబర్ 10లో ఏకంగా రూ.100 కోట్లు దాటిన ఎకరా భూమి ధర
- కొనుగోలు చేసింది సెల్వన్ కంపెనీ
- ఈ-వేలం ద్వారా వచ్చిన రూ.1,532 కోట్ల ఆదాయం




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ లో భూముల ధరలు చరిత్ర సృష్టించాయి. హెచ్ఎండీఏ కోకాపేట ఏరియాలో - నియోపోలిస్ ఫేజ్-2 భూముల వేలం నేడు ప్రభుత్వం చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ వేలంలో వివిధ కంపెనీలు భూములను భారీ రేటు చెల్లించి దక్కించుకున్నాయి. చరిత్రలో అత్యధికంగా ఎకరం రూ.100 కోట్ల ధర దాటింది. ఇంత భారీ

6లో

## విశాఖ నుంచి రంగంలోకి పవన్

- ఆగస్టు 10 నుంచి థర్డ్ ఫేజ్



అమరావతి (ప్రశ్న న్యూస్) జనసేన అధినేత పవన్ కల్యాణ్ మళ్లీ రంగంలోకి దిగుతున్నారు. తన ప్రచార రథం వారాహితో మళ్లీ ప్రజల్లోకి వెళ్లబోతున్నారు. ఇప్పటికే ఉభయ గోదావరి జిల్లాలో పవన్ వారాహి యాత్ర చేపట్టారు. రెండో విడతలుగా జరిగిన ఈ యాత్ర జనసేన నేతలు, కార్యకర్తల్లో ఉత్సాహన్ని నింపింది. గోదావరి జిల్లాల్లో జనసేన బలంగా ఉండటంతో ప్రజలకు నుంచి వారాహి విజయ యాత్రకు భారీ రెస్పాన్స్ వచ్చింది. దీంతో మూడో విడత వారాహి యాత్ర చేపట్టాలని పవన్ నిర్ణయించారు. విశాఖ నుంచి మూడో విడత వారాహి యాత్రను పవన్ ప్రారంభించనున్నారు. ఆగస్టు 10 నుంచి యాత్ర జరిపేందుకు ముహూర్తం ఖరారు చేశారు. గురువారం మంగళగిరిలోని పార్టీ

6లో

## కాంగ్రెస్ గూటికి జూపల్లి

- కేసీఆర్ ఓ ఫాసిస్ట్‌గా రాష్ట్రాన్ని ఏలుతున్నాడన్న జూపల్లి



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ స్పీడ్ పెంచింది. దూకుడుగా వ్యవహరిస్తూ చేరికలపై దృష్టిపెట్టింది. ఇప్పటికే ఇతర పార్టీలకు చెందిన పలువురు కీలక నేతలు

6లో

## రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచండి

### కొండ్రాన్ పల్లీ గిరిబాబు



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ సర్కిల్లో రామంతపూర్ డివిజన్లో అకాల వర్షాలు పడడంతో దెబ్బతిన్న రోడ్లను మరమ్మతు చేయాలని కాలనీలలో మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తుందని ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వైరస్ ప్రభావంతో అంటువ్యాధులు ప్రబలు తున్నాయని వర్షాలు పడడం వల్ల సాయంత్రం వేళలో అధికం అయ్యాయని వాటి నివారణకై చర్యలు చేపట్టవలసిందిగా ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసుల కు వినతిపత్రం సమర్పించిన తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కొండ్రాన్ పల్లీ గిరిబాబు,ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీలలో రోడ్లు లు డ్రైనేజీ లు దోమలు అధికంగా అవడంతో ప్రజలకు డెంగు మలేరియా వంటి వ్యాధులు సోకుతాయని పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ సిబ్బందితో పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కమిషనర్ కు విన్నవించామని డివిజన్లో సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కమిషనర్ ని కోరామని గిరిబాబు తెలిపారు.

## హెూమియోపతి వైద్య విద్యార్థుల నిరసనకు సంఘీభావం తెలిపిన గడ్డం సాయి కిరణ్



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** రామంతాపూర్ ప్రభుత్వ హెూమియోపతి హాస్పిటల్ వైద్య విద్యార్థులకు ఎనిమిది సంవత్సరాలుగా స్టైఫండ్ పెంచ కుండా వైద్య విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తోన్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా శాంతియుతంగా 8 రోజుల నుండి ధర్నా చేపడుతున్న హెూమియోపతి వైద్య విద్యార్థులకు సంఘీభావం తెలిపిన టి ఆర్ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం సాయి కిరణ్, ఈ సందర్భంగా సాయి కిరణ్ మాట్లాడుతూ కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం విద్యా, వైద్యం పై పూర్తి అలసత్వం ప్రదర్శించడం ఈ రాష్ట్రానికి మంచిది కాదని, హైకోర్టు తక్షణమే విద్యార్థులకు స్టైఫండ్ పెంచి వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం పెడచెవిన పెట్టి సుప్రీంకోర్టులో అప్పీలు దాఖలు చేసే దుస్థితి రాష్ట్రంలో నెలకొంది, సమస్యను పరిష్కరించలేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కరెంటు చార్జీలు, బస్ చార్జీలు, మెస్ చార్జీలు ,అన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న క్రమంలో వందల ఎకరాలు ఉన్న భూస్వాములకు కూడా రైతు బంధు పేరున డబ్బులు ఇస్తున్నారు. రేపటి ఆరోగ్య తెలంగాణ ను కాపాడే వైద్య విద్యకు కూడా తగిన సౌకర్యాలు కల్పించి నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ జూనియర్ డాక్టర్లు ,పీజీ విద్యార్థులు, టి ఆర్ వై ఎఫ్ సభ్యులు రాఘవేంద్ర రెడ్డి, రాంబాబు,కార్తీక్,అరవింద్,రవీందర్,దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంటీఏఆర్టి ఎన్నికల్లో మర్రి చేతిలో ఎమ్మెల్యే ఓటమి



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సార్వత్రిక ఎన్నికలు రాకముందే బిఆరెఎస్ క్యాడర్లో జోష్ నింపు తున్నారు నేతలు.నిన్న గురువారం బాలానగర్ ఇండస్ట్రి యల్ ఏరియాలో ఎంటీఏఆర్టి కంపెనీ యూనియన్ నాయకు లు విజ్ఞప్తి మేరకు ఎన్నికల బరిలో దిగిన మల్కాజిగిరి యంపీ నియోజకవర్గం, కంటోన్మెంట్ నియోజకవర్గం ఇన్చార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి. ప్రత్యర్థిగా బిజెపి సీనియర్ నాయకులు, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు.మేడ్చల్ జిల్లా పరిధిలో కుటీర పరిశ్రమలు, చిన్న సూక్ష్మ మధ్య తరగతి పరిశ్రమలు ఉండడం యాజిమానితో సమస్యలు అంతర్గత ఇబ్బందులు పరిష్కరించడానికి ఓ నాయకుడు ఉంటే ఎలాంటి సమస్యలు దరిచేరకుండా ఉండాలంటే నిత్యం ప్రజల మధ్య ఉండే నాయకుడు కావాలని ఎంటీఏఆర్టి యూనియన్ ఎన్నికల్లో మర్రి రాజశేఖర్ రెడ్డి బలపర్చిన నాయకులు.అలాగే మేడ్చల్ జిల్లాలో ఉన్న కంపెనీ యూనియన్ సంఘాలకు మర్రి చేసిన కృషి, సామాజిక సేవలు, నిత్యం ప్రజల మధ్యే ఉంటున్నారు.అయితే ఈ ఎన్నికల్లో మర్రి తరపు యూనియన్ నాయకులు గత ఎన్నికల్లో గెలిచిన బీఎంఎస్ యూనియన్ తరుపున యూనియన్ అధ్యక్షుడు గా ఎమ్మెల్యే రఘునందన్ రావు విఫలమైన అంశాలను కార్మికులతో మర్రి వర్గం బలంగా ప్రచారం చేయడంతో మర్రి రాజశేఖర్ రెడ్డి గెలుపుకు పునాది అయ్యింది.ఎంటిఏఆర్ టెక్నాలజీ స్టాఫ్, వర్కర్స్ కు పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.కార్మికులు అందించిన ఈ విజయం నాలో మరింత బాధ్యతతో పాటు కార్మికులు సంక్షేమం, వారి శ్రేయస్సు కొరకు మూడింతలు ఉత్సాహంతో పని చేస్తానని మర్రి పేర్కొన్నారు.అలాగే సంస్థ నుండి కార్మికుల హక్కులు సాధించే వరకు, అందరి సహకారంతో హర్నిశలు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈ ఎన్నికల్లో నాతో పాటు కష్టపడి న కార్మిక శాఖ మంత్రి వర్యులు మాల్లారెడ్డి , స్థానిక శాసన సభ్యులు వివేకానంద్ ఎంటీఏఆర్టి కార్యవర్గ సభ్యుల కు ,బిఆర్టీయు రాష్ట్ర నాయకు లకు, ప్రజాప్రతినిధులకు, తెరాస నాయకులకు,సహచర కార్మికులకు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజే శారు.ఏదేమైనాఇద్దరు మధ్య పోటీ తార స్థాయికి చేరుకుంది.మొదటి సారిగా పోటీ చేసిన, గట్టి పోటీతో హెూరా హెూరీ సాగిన యూనియన్ ఎన్నికల్లో మర్రి
గెలువడం, ప్రత్యర్థి బిజెపి దుబ్బాక ఎమ్మెల్యే రఘు నందన్ రావు ఓటమి చెందడం స్థానికంగా హాట్ టాపిక్గా మారిం ది.యూనియన్ ఎన్నికలు సార్వత్రిక ఎన్నికలు వలే టెన్షన్ కియేట్ చేసింది, చివరికి మర్రి ని విజయం వరించింది.

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పంజాగుట్ట ఏసిపి కలిసినా బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు



**సనత్ నగర్ (ప్రశ్న న్యూస్)** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పంజాగుట్ట ఏసిపి వెంకటేశ్వరరావు ని, ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాంప్రసాద్ ని, ఎస్సార్ నగర్ ట్రాఫిక్ సిఐ కొమురయ్య ని, సనత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ బాలరాజు యాదవ్ ని, శ్రీ బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సన్మానించారు.ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సరాఫ్ సంతోష్, యాదగిరి యాదవ్,ప్రభు గౌడ్,సురేష్ గౌడ్,కూతురు నరసింహ,ఆంజనేయులు యాదవ్,పుష్పలత,అనిల్,యాదగిరి గుప్త,గౌతమ్ రెడ్డి,రోజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అండదండలతోనే యథేచ్ఛగా భూకబ్జాలు

### కోట్లకు పడగలెత్తుతున్న అనుచరులుః బీజేపీ ఆరోపణ



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** తెర వెనుక ఎమ్మెల్యే సహాయ సహకారాలు అందిస్తుండటం వల్లనే కుత్బుల్లాపూర్లోని ప్రభుత్వ భూములు దర్జాగా కబ్జాలకు గురవుతున్నాయని, దీంతో అనుచరులు కోట్లకు పడగలెత్తుతున్నారని నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ నాయకులు ఆరోపించారు. ప్రగతినగర్లోని బీజేపీ కార్యాలయంలో అధ్యక్షులు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో గురువారం పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ కేవలం గాజులరామారం డివిజన్ పరిధిలోనే కోట్ల రూపాయల భూకుంభకోణం జరుగుతుందని, ఎమ్మెల్యే అండదండలు లేకుంటే ఇది ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి 2500 వరకు ఫ్లాట్లు చేసి బిఆర్ఎస్ నాయకులే అమాయక ప్రజలకు అమ్ముకుంటున్నారని రెవెన్యూ అధికారులు స్వయంగా కలెక్టర్కు నివేదిక ఇచ్చారని, ఇదే అదునుగా అనుచరులు మాత్రం కోట్ల రూపాయలు సంపాదించారని ఆరోపించారు. అంతేకాక జీడిమెట్ల ఇండస్ట్రీయల్కు సంబంధించిన ప్రభుత్వ భూముల్లో కూడా అధికార పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు కబ్జాలకు పాల్పడుతున్నారని, కబ్జాలు జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదనే ప్రకటనలు చేసే ఎమ్మెల్యే ఇంత పెద్ద ఎత్తున కబ్జాలు జరుగుతుంటే ఎందుకు నోరుమెదపడం లేదని ఆకుల సతీష్ ప్రశ్నించారు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్పై నిజాంపేట్ బిఆర్ఎస్ నాయకులు లేనిపోని విమర్శలు చేయడం అర్థరహితమని, ఆయన హయాంలో నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ప్రజా సంక్షేమాన్ని బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు విస్మరిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ దాసి నాగరాజు, జిల్లా ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు ప్రొ. చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి భిక్షపతి, జిల్లా ఓబీసీ మోర్చ కార్యవర్గ సభ్యులు కాశీ, కార్పొరేషన్ కార్యదర్శి శేషారావు, సుధాకర్రెడ్డి, సోషల్ మీడియా కోకన్వీనర్ సురేష్, ఉదయ్, విజయ్ కుమార్, కిసాన్ మోర్చ అధ్యక్షులు ప్రసాద్ రాజు, ఓబీసీ మోర్చ అధ్యక్షులు మదన్గౌడ్, 27వ డివిజన్ అధ్యక్షులు సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష విజయవంతం కృషిచేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు

- గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు
- స్వచ్ఛంద్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొణకా దేవసేనమ్మ



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్ )** ప్రజా సమస్యల పరిష్కారానికి గత నెలరోజులుగా నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంద్వారా వేలాదిమంది సమస్యలు పరిష్కరించడం జరిగిందని ఎమ్మెల్యే వరప్రసాద్ రావు,స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ పేర్కొన్నారు.గూడూరు పట్టణంలోని సొసైటీ ప్రాంతంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు.పట్టణంలోని సొసైటీ ప్రాంతంలో ఏర్పాటై ఉన్న ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే వరప్రసాద్ రావు,స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా గూడూరుఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావుమాట్లాడుతూ..ప్రజల సమస్యల పరిష్కారంకోసం ప్రజలవద్దకే అధికారులు వెళ్ళేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారన్నారు.నెలరోజులపాటు జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా వంద శిబిరాలు నిర్వహించి 69వేలా 805మందికి ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.రాజ్యాంగం అంటే విలువలేని వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఅనిఆయనవిమర్శించారు.స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ..పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగుతోందని కొనియాడారు. పాదయాత్రలో ప్రజల సమస్యలు తెలుసుకుని నవరత్నాలద్వారా అనేక పథకాలు అందించి అన్నీ వర్గాల ప్రజల అభిమానాన్ని జగన్మోహన్ రెడ్డి చూరగొన్నారని పేర్కొన్నారు.అనేక సంవత్సరాలుగా గూడూరు పట్టణంలో జరగని అభివృద్ధి గత నాలుగేళ్ళలో జరిగిందని దేవసేనమ్మ వివరించారు.ఈ సమావేశంలో ఎ.ఎం.సి చైర్మన్ యమునమ్మ,వైస్ చైర్మన్ గోవర్ధన్,ఎంపిపి గురవయ్య,నాయకులు బత్తిని విజయకుమార్, నాయకులు బోమిడి శ్రీనివాసులు,గోపాల్ యాదవ్, రమేష్,అజీజ్ ఖాన్,వినీష్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈఈ, డీఏఓలపై చర్యలు తీసుకోవాలి

- విధులు నిర్వహిస్తున్నా వేధిస్తున్నారు
- అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు
- డిప్యూటీ కమీషనర్ కి వినతి పత్రం సమర్పించిన ఇరిగేషన్ సెక్షన్ (బోర్ వెల్) కార్మికులు



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** అధికారులకు వారధిగా పనిచేస్తున్నా వారికి వేధింపులు తప్పడం లేదు. పనికి తగ్గ గౌరవం లభించక ఆవేదనకు గురవుతున్నారు. అధికారులు వేసిన అన్ని సెక్షన్లలో విధులు నిర్వహించినా చిన్న చూపు చూస్తూ.. కించపరుస్తున్నారని, మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఇది వెస్ట్ జోన్ పరిధి చందానగర్ సర్కిల్-21లో ఇంజినీరింగ్ బోర్ వెల్ సెక్షన్ లో విధులు నిర్వహించే కార్మికుల పరిస్థితి.
గురువారం వారంతా వెస్ట్ జోన్ పరిధి చందానగర్ సర్కిల్-21 డిప్యూటీ కమీషనర్ కి వినతి పత్రం సమర్పించారు. కార్మికులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న ఈఈ, డీఏఓ లపై చర్యలు తీసుకోవాలని కోరారు. వారు ఎన్ని రకాలుగా డ్యూటీలు ఎమర్జెన్సీ, మాన్సూన్, తదితర పనులు వేసినా చేస్తున్నామని, కానీ ఏమి చేయడం లేదంటూ వేధిస్తున్నారని, తమ పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్నారని, తీవ్ర పదజాలంతో దూషిస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. వారిలో బి. రఘు, ఎస్.కె. జుబైర్, హనుమంతు, ఏ. నర్సింహా రెడ్డి, ఎం. శ్రీను, దశరథ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ డైమండ్ హిల్స్లో అగ్ని ప్రమాదానికి గురైన గుడిసెలు

- బాధిత కుటుంబాలను కలసి ధైర్యం చెప్పిన కార్పొరేటర్ హమీద్ పటేల్



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** కొండాపూర్ డివిజన్ పరిధిలోని డైమండ్ హిల్స్ లోని కార్ లాంజు షోరూమ్ వెనుక ఉన్న స్థలంలోని గుడిసెలకు అగ్ని ప్రమాదం జరగటంతో రెండు గుడిసెలు దగ్ధం అయ్యాయి మరో రెండు గుడిసెలు పాక్షికంగా దగ్ధం అవ్వటం జరిగింది. గుడిసెలు అగ్ని ప్రమాదానికి గురి అవ్వటం తెలుసుకొన్న కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితులకు ధైర్యం చెప్పారు. కార్పొరేటర్ హమీద్ పటేల్ తో పాటు బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు గువ్వల రమేష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ కలసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పది వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం బాధిత కుటుంబాలకు కార్పొరేటర్ హమీద్ పటేల్ అందజేశారు. అనంతరం ప్రభుత్వ సహకారం త్వరగా అందేటట్టు చేస్తానని బాధితులకు కార్పొరేటర్ హమీద్ పటేల్ హామీ ఇచ్చారు.

## రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిశీలించిన బీజేపీ మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు ఆకుల విజయ



**సనత్ నగర్ (ప్రశ్న న్యూస్)** సంజీవ రెడ్డి నగర్ కాలనీ లో స్థానీకుల సమస్యలు మేరకు బీజేపీ మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు కర్ణాటక రాష్ట్ర మహిళా మోర్చా ఇంచార్జి ఆకుల విజయ ఎస్.ఆర్.టి కాలనీ లో పర్యాటించారు.డ్రైనేజీ, రోడ్లకి సంబందించిన సమస్యలు స్థానికులు తెలియజేసారు,వెంటనే జలమండలిశాఖ అధికారులు, ఇంజినీరింగ్ విభాగం అధికారులు మరియూ మిగత సిబంధి విబాగం అధికారులు తో మాటలాడి అక్కడ పరిస్థితి గురించి తెలుసుకొని సమస్యలను త్వరగా పరిష్కరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో %×% బీజేపీ నాయకులు నవీన్ గౌడ్, దశరత్ గౌడ్, సతీష్ రెడ్డి, ఉత్తమ్ సింగ్ కాలనీ ప్రజలు శ్రీను, ప్రవీణ్, అశోక్, వేణు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## సనత్ నగర్ అసెంబ్లీలో మహా జన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం



**సనత్ నగర్ (ప్రశ్న న్యూస్)** "మహా జన్ సంపర్క్ అభియాన్ " లో భాగంగా సనత్ నగర్ అసెంబ్లీలో పర్యటించి పలువురు వ్యాపారవేత్తలను సీనియర్ సిటిజన్స్ కలిసి ప్రధాని నరేంద్రమోదీ 9 ఏళ్లలో చేసిన సేవ, సుపరిపాలన తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం చేసిన అభివృద్ధి, అందించిన సహాయం గురించి వివరిస్తూ పుస్తకాన్ని అందించడం జరిగింది. అలాగే ప్రధాని నరేంద్ర మోదీ కి, బిజెపి కి మద్దతుగా నిలవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మహంకాళి జిల్లా అధ్యక్షులు శ్యామ్ సుందర్ గౌడ్, శ్రీశైలం గౌడ్,దయానంద్, కానూరి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



**మంథని ఫిబ్రవరి 3** రైతు పక్షపాతి తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రుణమాఫీని ప్రకటించి రైతు బిడ్డ అని నిరూపించుకున్నారని బిఆర్ఎస్ పార్టీ మంథని ఎంపీపీ కొండ శంకర్ పార్టీ అధ్యక్షుడు ఎగోలపు శంకర్ గౌడ్ అన్నారు. బుధవారం హైదరాబాదులో నిర్వహించిన కేబినెట్ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు విడుదలవారీగా రుణమాఫీ చేయాలని తీసుకున్న నిర్ణయానికి తెలంగాణ రైతాంగం హర్షం వ్యక్తం చేస్తుందని బిఆర్ఎస్ నాయకులు అన్నారు.

ముఖ్యమంత్రి ప్రకటన మేరకు బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మంథని అంబేద్కర్ చౌక్ లో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు చేసుకున్నారు. స్వీట్స్ పంచి, టపాకాయలు పేల్చి ఆనందోత్సాహాలలో మునిగి తేలారు.

# సంపాదకీయం

## ఆర్టీసీ విలీనం కార్మికులకు మేలేనా ?

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం హాట్ టాపిక్ గా మారింది. ఇప్పటికే ఏపీలో ఆర్టీసీ ఉద్యోగుల్ని విలీనం చేశారు. దీంతో అక్కడ ఉద్యోగులకు మేలు జరిగిందా లేదా అన్న చర్చ ప్రారంభమయింది. మరి ఏపీలో ఉద్యోగులకు మేలు జరిగిందా ? విలీనం వల్ల తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు మేలు జరుగుతుందా ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ విలీనం తరువాత ఎలా ఉంది..కార్మికులు ఫుల్ ఖుషీనా.. శాలరీలు ఎలా ఉన్నాయి.. ఈ విషయాలను గురించి కార్మికులను ప్రశ్నిస్తే దిమ్మ తిరిగే విషయాలు చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థలో విలీనంత తరువాత పరిస్థితులు పై కార్మికుల నుండి షాకింగ్ రియాక్షన్స్ వస్తున్నాయి. సీనియర్లను కాదని, జూనియర్లకు శాలరీల పెంపుదల చేయటం పై వారు మండిపడుతున్నారు. అదేం లెక్కంటే అధికారులు నోరు మెదపటం లేదని గుర్రుగా ఉన్నారు. విలీనం అయిన సంతోషం లేదంటున కార్మికుల వర్గాలు. కార్పొరేషన్ నుంచి ప్రభుత్వంలో విలీనం అయిన తర్వాత తాము మరింతగా వెనుకబడిపోయామని ఏపీ ఆర్టీసీ ఉద్యోగులు చెబుతున్నారు. రాష్ట్ర విభజన తరువాత ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్న డిమాండ్ ఆంధ్రప్రదేశ్ లో ఉంది. అయితే గత తెలుగు దేశం ప్రభుత్వం హామీ ఇచ్చి కూడ అమలు చేయకపోవటంతో అదే హామిని అమలు చేస్తానని అధికారంలోకి వచ్చిన వైసీపీ అన్నట్లుగానే ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల్ని విలీనం చేసింది. దీంతో ఈ ప్రభావం అటు తెలంగాణా పై కూడా పడింది. ఆర్టీసీ లో విలీనం సాధ్యం కాదని గతంలో ప్రకటన చేసిన తెలంగాణా సీఎం కేసీఆర్, కార్మికుల డిమాండ్ మేరకు తెలంగాణా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారు. ప్రభుత్వంలో విలీనం తరువాత మీరు ఎలా ఉన్నారంటూ ఏబీపీ దేశం పలకరించిందే తడవు... కార్మికుల తమ సమస్యలను ఏకరవు పెట్టారు. చివరకు వైసీపీ అనుబంధంగా ఉన్న కార్మిక సంఘాలు సైతం తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ లో విలీనం తరువాత తమ పరిస్థితి వెనుకబడినట్లుగా అయ్యిందని మిగిలిని కార్మికులు అంటున్నారు. సీనియారిటి, జూనియర్ అనే అంశాలను పక్కన పెట్టి నిన్న కాక మొన్న ఉద్యోగంలో చేరిన వారికి పది వేల రూపాయలకు పైగా జీతాలు పెంచారని, తమకు మాత్రం కేవలం 3వేల రూపాయలు పెంచారని అంటున్నారు. అదేమంటే, అదికారులు స్పందించటం లేదని చెబుతున్నారు.అంతే కాదు ప్రభుత్వం లో విలీనం అయిన సంతోషం కార్మికుల్లో లేదని, ప్రదానంగా వైద్య సదుపాయం లేకుండాపోవటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని అంటున్నారు. కార్పొరేషన్ లో ఉండగా ప్రైవేట్ ఆసుపత్రికి వెళితే ఎంత ఖర్చు అయినా భరించే వారని, అయితే ప్రభుత్వంలో విలీనం అయిన తరువాత, ప్రైవేట్ ఆసుపత్రులు ఈహెచ్ఎస్ పై సదుపాయాలు ఇవ్వలేమని చేతులు ఎత్తేస్తున్నాయని అంటున్నారు. దీని వలన కార్మికులు అనారోగ్యం బారినపడి .. సర్వం పోగొట్టుకుంటున్నారని అంటున్నారు. తెలంగాణా రాష్ట్రంలో ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేసిన తరువాత అక్కడ కార్మికులు సంబరాలు చేసుకుంటున్న నేపధ్యంలో ఆంధ్రప్రదేశ్ లో విలీనం తరువాత కార్మికుల అవస్థలు చెప్పుకోవటం విశేషం.. అధికారులకు ప్రభుత్వం నుండి సరైన ఆదేశాలు ఇచ్చి, పర్యవేక్షణ చేస్తే పరిస్థితుల్లో మార్పులు వస్తాయని కార్మికుల ఆశిస్తున్నారు. మరో వైపు ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం ఎన్నికల స్టంటా? అని విలేకరులు ప్రశ్నించగా, "ఎన్నికల స్టంట్ అనుకో.. ఏదైనా అనుకోండి.. మాది రాజకీయ పార్టీ.. అని మంత్రి వ్యాఖ్యానించారు. "మాది రాజకీయ పార్టీ వయా.. ఎన్నికలనుకో ఏదన్నా అనుకో.. కార్మికులైతే న్యాయం జరిగిందా లేదా? వాళ్ల భవిష్యత్తు మంచిగా అయిందా లేదా? ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చినయా లేదా? ఎన్నికలకు ఎట్లనన్నా పోతం, ఎన్నికల స్టంట్ ఉంటది. ఇది రాజకీయ పార్టీ. కానీ, చేసే దిల్, ధైర్యం కావాల. ఎంత ఫండ్స్ కావాలె. ఎంత ధైర్యం కావాల. అది మా కేసీఆర్ కే ఉంది" అని మాట్లాడారు. అటు ప్రతిపక్షాలు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని స్టేట్ కేబినెట్?లో తీసుకున్న నిర్ణయం.. ఆ సంస్థ కార్మికులపై ప్రేమతో కాదని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. ఈ నిర్ణయం వెనుక కుట్ర దాగి ఉందని తెలిపారు. ఆర్టీసీకి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విలువైన ఆస్తులు అమ్ముకునేందుకే అని ఫైర్ అయ్యారు.

## నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ బుడ్డా స్వర్ణలత భాగ్యరాజ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయపేట గ్రామంలో స్థానిక సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ ఆధ్వర్యంలో:-జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో నులిపురుగుల నిర్మూలానకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు చందాయిపేట ఉపకేంద్రం ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ల ఆశావర్కర్ల ఉపాధ్యాయులు కలిసి ఆల్బెండజోల్ ట్యాబ్లెట్లు విద్యార్థులకు వేశారు. సర్పంచ్ మాట్లాడుతూ చిన్నారులు అనారోగ్యానికి గురికాకుండా ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించాలి అనేదే తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ మరియు ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి లక్ష్యం అని అన్నారు.బాల్యంలో అనారోగ్యానికి గురైతే భవిష్యత్తులో ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంటుంది అందుకే ఆరోగ్యవంతమైన సమాజాన్ని తయారు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు కృషి చేస్తున్నారు అన్నారు,గోళ్లలో ఎప్పటికప్పుడే కత్తిరించుకోవాలి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి బహిరంగ మల విసర్జన మానేయాలి పరిశుభ్రమైన నీటినే తాగాలి పండ్లు, కూరగాయాలు తినే ముందు వాటిని నీటితో శుభ్రంగా కడుక్కోవాలి.భోజనం చేసే ముందు, మల విసర్జన చేసిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి సర్పంచ్ స్వర్ణలతభాగ్యరాజ్ విద్యార్థులకు సూచనలు ఇచ్చారు.ఆహార పదార్థాలపై ఎల్లప్పుడూ మూతలను కప్పి ఉంచాలి నీటిని కాచి చల్లార్చిన తర్వాతనే తాగాలి.అని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అనురాధ, ఎమ్మె హెచ్ పి డాక్టర్ గీత, సెకండ్ ఏఎన్ఎం నవనీత. ఆశ వర్కర్లు అరుణ. ఉపాధ్యాయులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు విద్యాసంస్థల్లో నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం

- డా. శంకరా దేవి



మంథని( ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్ర శేఖర్ ఆదేశాల మేరకు నులి పురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని మంథని పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్ వాడి కేంద్రాలలో నులి పురుగుల నివారణ చర్యల్లో భాగంగా మాత్రలు పంపిణీ చేశారు మంథని ఎంపీపీ కొండ శంకర్ .మున్సిపల్ వైస్ చైర్మన్ అరెపల్లి కుమార్ 11వ వార్డు కౌన్సిలర్ శ్రీ వికె రవి నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీలో భాగస్వాములయ్యారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాయులు, ఎ ఎన్ ఎం లు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కాళేశ్వరం పూర్తి చేయాలని సీఎం కేసీఆర్‌ను కోరిన జెడ్పీ చైర్మన్



మంథని (ప్రశ్న న్యూస్) మంథని నియోజకవర్గంలో అసంపూర్తిగా నిలిచిపోయిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ను పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జీ పుట్ట మధూకర్ కోరారు. గురువారం అసెంబ్లీ ప్రాంగణంలోని ముఖ్యమంత్రి చాంబర్‌లో సీఎం కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ప్రస్తావించారు.చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేస్తే ఈ ప్రాంత రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ విషయంలో ప్రత్యేక దృష్టిసారించి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఆయన కోరారు.అదే విధంగా నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటైన పలిమెల మండలంలో ప్రజల సౌకర్యార్థం, పరిపాలనా సౌలభ్యం కోసం ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని, నియోజకవర్గంలో ఇటీవల భారీ వర్షాల వరదలతో నష్టపోయిన రైతులు, ప్రజలకు పరిహారం అందించి ఆదుకోవాలని ఆయన సీఎం కేసీఆర్ కు విజ్ఞప్తి చేశారు.

## కేసీఆర్‌ను వణుకు పుట్టిస్తున్న కాంగ్రెస్ వరంగల్ రైతు డిక్లరేషన్

- కేసీఆర్ మాటలు.. నీటి మూటలే
- అన్ని బూటకపు హామీలే
- ఒక్క దానికి ఇప్పటికీ ఉత్తర్వులు లేవు
- మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ హాఫీజ్ మొల్సాబ్




మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) మెదక్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వరంగల్లో ప్రకటించిన రైతు డిక్లరేషన్ కేసీఆర్ వెన్నులో వణుకు పుట్టిస్తుందని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ హాఫీజ్ మొల్సాబ్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు గురువారం నాడు ఆయన మీడియాతో మాట్లాడారు. 9 సంవత్సరాల పరిపాలనలో రైతుల బతుకులు ఆగమయ్యాయని గుర్తించి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రైతుల కోసం వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకటించిందన్నారు. రైతు డిక్లరేషన్ లోని అంశాలు అధికార పార్టీ నేతలకు కంటినిండా నిద్ర లేకుండా చేస్తున్నాయన్నారు. ఎన్నికలవేళ రైతులు అధికార పార్టీని బొంద పెడతారన్న భయంతో రుణమాఫీ అని కొత్త అబద్ధాన్ని కెసిఆర్ సృష్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత తొమ్మిదేళ్లుగా రుణమాఫీ అంశాన్ని ఎందుకు పట్టించుకోలేదని ఆయన ప్రశ్నించారు. ఆర్టీసీ ఉద్యోగులను కేసీఆర్ తీవ్రంగా మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికల వేళ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. దాని కోసం వేసిన కమిటీ టీ, బిస్కెట్ లకు మాత్రమే పరిమితమని, కేసీఆర్ అబద్ధాలను నమ్మి ఇంకా మోసపోవద్దని సూచించారు. ఇప్పటి వరకు ఇచ్చిన ఏ హామీకి జీఓ జారీ చేయలేదన్న విషయం గుర్తుంచుకోవాలని హితవు పలికారు.

## జవహర్ నవోదయ విద్యాలయం లో ప్రారంభమైన రీజినల్ స్థాయి కబడ్డీ పోటీలు



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) గోపనపల్లి,ఆగస్టు 3 రీజనల్ స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా నవోదయ విద్యాలయ సమితి హైదరాబాద్ రీజన్ డిప్యూటీ కమిషనర్ శ్రీ గోపాలకృష్ణ ప్రారంభించారు. ఈ పోటీల్లో కర్ణాటక రాష్ట్రం నుంచి చిత్రదుర్గ, కలబురిగి, తుంకూర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి కృష్ణ, కర్నూలు తెలంగాణ రాష్ట్రం నుండి మహబూబ్ నగర్,క్లస్టర్లు పాల్గొంటున్నాయి. ప్రతి క్లస్టర్ నుండి బాలురు మరియు బాలికలు అండర్ 19 అండర్ 17 అండర్ 14 విభాగాలుగా పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా యు.వి.రజనీకాంతరావు డిజి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్రీ ప్రవీణ్ కుమార్ ప్రెసిడెంట్ ఆఫ్ ఐ యస్ ఎ సి ఎ పాల్గొన్నారు.క్రీడలు విద్యార్థులకు ఎంతో అవసరమని ఆరోగ్యానికే కాక మానసిక వికాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని గోపాలకృష్ణ క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు.



ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా విద్యాలయ ప్రిన్సిపల్ డి విజయ్ భాస్కర్ వ్యవహరించారు.

# కురుగొండ లో మాజీ ఎంపీ "సుడిగాలి "పర్యటన

- చంద్రబాబు తోనే రాష్టానికి భవిష్యత్తు - అరాచక పాలనతో ప్రజలు విసిగిపోయారు
- టిడిపి చైతన్య యాత్రలో ధ్వజమెత్తిన మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం
- నేడు రాష్టంలో దళారి వ్యవస్థ నడుస్తోంది - కురుగొండ లో మహాశక్తి కార్యక్రమం ప్రారంభం.



ఓజిలి (ప్రశ్న న్యూస్) మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భవిష్యత్తు అని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ జన చైతన్య యాత్ర గురువారం ఓజిలి మండలం లోని కురుగొండ గ్రామంలో దిగ్విజయంగా సాగింది. ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలో వస్తే పనికి సంక్షేమ పథకాలు అందుతాయని ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో వర్ధిల్లుతుందని ఆయన అన్నారు.ఓజిలి మండలం లోని కురుగొండ గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలోమహాశక్తి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో దళారీ వ్యవస్థ నడుస్తోందని, సామాన్యులు బతికే పరిస్థితి ఈ ప్రభుత్వం కల్పించలేకపోయిందని విమర్శించారు. నిత్యావసర సరుకుల నుంచి ప్రతి వస్తువుకు ముక్కుపిండి అధిక ధరలను ఈ ప్రభుత్వం వసూలు చేస్తోందని ఆయన విమర్శించారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మహిళల గురించి ప్రత్యేకంగా ఆలోచించి ఈ మహాశక్తి రథం కార్యక్రమం ద్వారా మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేశారన్నారు. దీపం పథకం పేరుతో ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు ఆడ బిడ్డ నిధి కింద నెలకు రూ.1500, తల్లికి వందనం పేరుతో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికీ ఏడాదికి రూ.15 వేలు ఇచ్చే విధంగా రూప కల్పన చేశారని తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపించుకుంటే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు.టిడిపికి ప్రజల్లో రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని వైసిపి అరాచక పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. గత ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఓటు అనే ఆయుధంతో తిరిగి ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. గత నాలుగు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి లేదన్నారు. ప్రజలకు తాగడానికి నీళ్లు ఇవ్వడు కానీ కర్ణాటక మద్యాన్ని మాత్రం ప్రతి గడపగడపకు చేరువేస్తున్నారని, నియోజకవర్గంలో ఇసుక మాఫియా, పేకాట, భూ మాఫియా, దౌర్జన్యాలు చేసిన ఘనత వైసిపి కేదక్కిందని ఆరోపించారు. 2024లో టిడిపి జెండా ఎగరడం ఖాయమని జోష్యం చెప్పారు. భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ అధినేత చంద్రబాబు ఆరు సంక్షేమ పథకాలను టిడిపి మినీ మేనిఫెస్టో లో ప్రవేశపెట్టాడని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. సైకో పోవాలంటే సైకిల్ రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల విజయకుమార్ నాయుడు , ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, మహిళా అధ్యక్షురాలుకు చివాడ పవిత్ర రెడ్డి, ఉపాధ్యక్షురాలు గుంట మడుగు ప్రసన్న, దాసరి నిరంజన్ కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, పాడి వెంకటసుబ్బయ్య,అనుబోలు. రవీంద్రారెడ్డి, చింతల సరోజినమ్మ, సుబ్రహ్మణ్యం రాజు, కార్తీక్ రాజు, జయ చంద్రారెడ్డి, కిషోర్ కుమార్ రాజు, నారాయణ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నరేష్ రాజు, పురుషోత్తం రాజు,గెడి. శ్రీనివాసులు రెడ్డి, కట్టంరెడ్డి శ్రీనివాసరెడ్డి , కన్న సుబ్రహ్మణ్యం ,యన్ . వినోద్ కుమార్, రాజా నాయుడు, నరేష్ వెంకటేష్, కోటి యాదవ్,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సిరిసిల్లలో మూడు లక్షలకే హత్య

**- పాతి పెట్టే వరకు సిఫారీ ముఠాదే బాధ్యత - మిస్సింగ్ ఫిర్యాదు ఇవ్వడంతో రంగంలోకి దిగిన పోలీసులు**

**- రెండు గంటలలో హత్య కేసును చేదించిన పోలీసులు**

సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) ముసలితనానికి కుసుమగూడాలు అనే విధంగా తయారయింది లోకం తీరు. ముసలితనానికి కట్టుకున్న భార్యను అనుమానించాడు. పదే పదే కొట్టడంతో అడ్డు తొలగించుకోవడానికి మూడు లక్షలు సుఫారి ఇచ్చి కట్టుకున్న మొగుడ్ని ఖతం చేయాలని పథకం వేసింది. గత నెల 13వ తేదీన హత్య జరుగగా శుక్రవారం పోలీసులు వివరాలు వెల్లడించారు. సిద్దిపేట జిల్లా చింతమడక గ్రామానికి చెందిన కనకవ్వ(60) కాశయ్య(65) బతుకుదెరువు కోసం సిరిసిల్లకు 25 ఏళ్ల క్రితం వచ్చారు. వీరికి ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు కూతుళ్ళకు పెళ్లి జరగక కొడుకు మానసిక స్థితి సరిగా లేదు. కనుకవ్వ కాశయ్య దంపతులిద్దరూ సిరిసిల్ల మార్కెట్లో కూరగాయలు విక్రయిస్తారు. ఈ మధ్యకాలంలో భార్యపై భర్తకు అనుమానం కలిగింది. పలుమార్లు కనుకవ్వనుకొట్టాడు. భర్త వేధింపులు తట్టుకోలేకపోయింది. తమ్ముని వరుసయ్యే వ్యక్తికి విషయం చెప్పింది. భర్తను చంపితే మూడు లక్షలు ఇచ్చేందుకు ఒప్పందం చేసుకుంది. గత నెల 13వ తేదీన మద్యం మత్తులో కాశయ్య నిద్రిస్తుండగా అనుకున్న పథకం ప్రకారం తాను సంప్రదించిన వారికి సమాచారం ఇచ్చింది. వారు ఇంటికి చేరుకొని నిద్రలో ఉన్న కాశయ్య గొంతుకు దుప్పటి చుట్టి ఊపిరి ఆడకుండా చేసి చంపేశారు మృతదేహాన్ని కారులో వేసుకొని సిరిసిల్లలోని మానేరు వాగు చెద్దాం వద్ద బొందల గడ్డలో పూడ్చిపెట్టారు. డబ్బులు తీసుకొని వెళ్ళిపోయారు.

### డబ్బుల కోసం బ్లాక్ మెయిల్

చంపడానికి చేసుకున్న ఒప్పందంతో పాటు హత్య చేసిన విధానాన్ని నిందితులో ఒకరు వీడియో తీసినట్లు సమాచారం హత్య చేసిన తర్వాత వచ్చిన రెండు లక్షలతో జల్సాలు చేసే సమయంలో మరో లక్ష కావాలంటూ కనుక డిమాండ్ చేశారు డబ్బులు ఇవ్వకుంటే హత్యకు సంబంధించిన వీడియో పెడితే బయటపెడతామని బెదిరించే సాగారు ఈ తాతంగం అంత బయటకు పొక్కింది. దీనిపై పోలీసులు విచారణ చేపట్టారు కూరగాయల మార్కెట్ ఏరియాలో నిఘా పెట్టి నుంచి సమాచారం సేకరించారు.

**మిస్సింగ్ పిర్యాదు అందిన రెండు గంటల్లో సాంకేతికత ఆధారంగా హత్య కేసును చేధించిన పోలీసులు**
**ఎస్పీ అఖిల్ మహాజన్ వివరాలు వెల్లడించారు**
**జిల్లా పోలీస్ కార్యాలయంలో వివరాలు వెల్లడించిన ఎస్పీ అఖిల్ మహాజన్**



సిరిసిల్ల సుభాష్ నగర్ కి చెందిన కాశయ్య అనే వ్యక్తి గత కొద్ది రోజుల నుండి త్రాగటానికి అలవాటుపడి, తన భార్య అయిన కనుకవ్వ ను అనుమానిస్తూ మాటలతో తరచూ వేదించుచుండగా, అట్టి వేదింపులు భరించలేక, కనుకవ్వ వరుసకు తనకు తమ్ముడు అయిన నర్సయ్య కు తన భర్త వేదించే విషయాని చెప్పి, అతన్ని ఎంత డబ్బు ఖర్చయినా పర్వాలేదు ఎలాగైనా చంపమని చెప్పగా అందుకు నర్సయ్య 3 లక్షల రూపాయలు తీసుకొని తన స్నేహితుడు అభిలాష్ కు విషయం చెప్పి అతనికి 50,000/- రూపాయలు ఇస్తానని ఒప్పించి, వారు అనుకున్న పథకం ప్రకారం తేదీ:13.07.2023 గురువారం రోజున కనుకవ్వ, నర్సయ్య, అభిలాష్ లు కలిసి రాత్రి అందాజ 11 గంటల ప్రాంతంలో మృతుడు తన ఇంట్లో పడుకుని యుండగా, మృతుని నోరు మూసి మెడకు దుప్పటీని బిగించి గట్టిగా గుంజగా మృతుడు చనిపోయినాడు.

కాశయ్య మృత దేహాన్ని అభిలాష్ యొక్క కారులో, నర్సయ్య మరియు అభిలాష్ లు వేసుకొని అక్కడనుండి నెహ్రూనగర్ అంభా బాయి గుడి దగ్గరలో గల చెక్ డ్యామ్ వద్ద మానేరు వాగులో పార సహాయముతో గొయ్యి తీసి శవాన్ని అందులో వేసి పాతి పెట్టి ఎవరికి కనబడకుండా ఇసుక కప్పివేసినారు.

### మృతుడి తమ్ముడు ఫిర్యాదుతో వెలుగులోకి ఘటన

బుధవారం తేదీ: 02.08.2023 రోజున మృతుని స్వంత తమ్ముడు అయినటువంటి రాందాని యెల్లయ్య నివాసము: రామంచ గ్రామం, సిద్దిపేట్ జిల్లా అనునతడు తన అన్న అయిన రాందాని కషయ్య గత 15 రోజులుగా కనిపించడం లేదని ఇట్టి విషయములో తన వదిన అయినటువంటి రాందాని కనకవ్వ పై అనుమానం ఉన్నది అని సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇచ్చినాడు.

ఫిర్యాదు పై మ్యాన్ మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీస్ లు దర్యాప్తు లో భాగంగా ఈ కేసును సాంకేతికత ఆధారంగా 02 గంటల్లో ఛేదించి ముగ్గురు నిందితులను గురువారం రోజున సాయంత్రం తంగాలపల్లి లో, గాంధీ నగర్ లో, సిరిసిల్ల బైపాస్ లో పట్టుకొని విచారించగా అట్టి నేరం తామే చేసినట్టుగా ఒప్పుకోవడం జరిగిందన్నారు.

అనంతరం ముగ్గురు నిందితులను రిమాండ్ కి తరలించడం జరిగిందన్నారు. కేసు చెదనలో కృషి చేసిన సిరిసిల్ల డిఎస్పీ ఉదేయ్ రెడ్డి , టౌన్ సి. ఐ ఉపేందర్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ శ్రీకాంత్, జనార్ధన్, గోపాల్ లను అభినందించి క్యాష్ రివార్డు అందజేశారు.

# నిండు సభలో సాయన్న కు నివాళులు,గొప్ప నాయకుడన్న సిఎం కేసిఆర్

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభానికి ముందు సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే దివంగత నేత మాజీ ఎమ్మెల్యే సాయన్న కు సభ నివాళులు అర్పించింది.సాయన్న సంతాపతీర్మాణాన్నిసిఎం కేసిఆర్ ప్రవేశ పెట్టారు.అలాగే సభలో సిఎం కేసిఆర్ మాట్లాడుతూ దివంగత నేత మాజీ ఎమ్మెల్యే సాయన్న నాలుగు దశాబ్దాలు శాసనసభ్యునిగా, వివిధ హెూదాల్లో పనిచేశారు, వ్యక్తి గతంగా తాను నాకు తెలుసు, అలాగే అందరికీ సుపరిచితమే ఎలాంటి సందర్భంలోనైనా చిరు నవ్వుతో , ఓపికతో అందరితో కలుపుకొతనం కల్గిన వ్యక్తి సాయన్న.తాను సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సిఎం గా నేనుప్పుడు పలు సందర్భాల్లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న సమస్యలు పట్ల చర్చించేవారు.వీకర్ సెక్షన్లో నిరుపేదలు ఇండ్లు నిర్మించుకోవాలంటే ఆర్మీ అధికారులతో నిత్యంజరగడమే కాలం చెల్లిన నిబంధనలతో ప్రజలను నరకం చూపిస్తారు.అలాగే ప్రజలను చాలా ఇబ్బందులకు గురి చేస్తారంటూ ఆవేదనా వ్యక్తం చేసేవారు స్వర్గీయ సాయన్న.అనేక సందర్భాల్లో కంటోన్మెంట్ని హైదరాబాద్లో విలీనం చేస్తే ప్రజలు చాలా సంతోషంగా ఉంటారని ఆయనతోచర్చించిన విషయాన్ని గుర్తు చేసిన సిఎం కేసిఆర్.అలాగే కంటోన్మెంట్ అంశంపై మున్సిపల్ ఐటీ శాఖ మంత్రి కేటిఆర్ తో మాట్లాడి రక్షణ శాఖకు లెక్కకు మించి లేఖలు రాసిన దాఖలాలు ఉన్నాయి.అదిగాక గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దేశంలో ఉన్న కంటోన్మెంట్ లను దఫాలు వారిగా స్థానిక మున్సిపాలిటీ లో కలిపే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం ఉంది.అది శుభ సూచకం, స్వర్గీయ సాయన్న కోరిక నెరవేరినట్లే, నాన్ కాంట్రీవర్సల్ వ్యక్తి, వారికుటుంబ సభ్యులు కూడా నాకు సుపరిచితమే, సాయన్న కూతురు లాస్యనందిత గతంలో కవాడిగూడ కార్పొరేటర్ గా ప్రజలకు సేవలందించిన విషయాన్ని గుర్తు చేస్తూ,ఆకుటుంబం మా కుటుంబం అంటూ, వారిని కాపాడుకునే బాధ్యత మాపై ఉందన్నారు సిఎం.అలాగే శాసనసభలో తీర్మానం ప్రవేశపెడుతు దివంగత నేత మాజీ ఎమ్మెల్యే సాయన్న సౌమ్యుడు,ఊన్నత విద్య కల్గిన వాు, శాసనసభ్యుడిగా ఉన్నత స్థాయికి ఎదిగారు,నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వారి సాధక బాధకాలు అడిగి



తెలుసుకునేవారు .ఆయన రాజకీయ అరంగేట్రం1983 , గత ఆంధ్రప్రదేశ్ శాసనసభ లో 1994నుండి2009 వరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గానికి సేవలు అందించారు .2014లో తెలంగాణ శాసనసభ్యులుగాఎన్నికయ్యి, మరణించే వరకు తెలంగాణ ఎమ్మెల్యేగా ఉన్నారు.అలాగేమరోసారి దివంగత నేత మాజీ ఎమ్మెల్యే సాయన్న కి నివాళులర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు సభలో తీర్మానం చేశారు సిఎం కేసిఆర్. అనంతరం సాయన్న వారసులు సిఎం కేసిఆర్ కలిసి ఆశీర్వచనం తీసుకున్నారు.గడిచిన ఆరునెలల తర్వాత ఆ కుటుంబంలో నవ్వులు వికసించాయి.ఆనందంలోసాయన్న కుటుంబ సభ్యులు.నిండు సభలో దివంగత నేత మాజీ ఎమ్మెల్యే సాయన్న ,వారి వార సుల గురించి ప్రస్తావించడం చూస్తుంటే, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆ కుటుంబం నుంచే సాయన్న వారసులు ఎన్నికల బరిలో ఉంటారని పలువురు అభిప్రాయంవ్యక్తం చేస్తున్నారు.

# మార్కెట్లో మౌళిక సమస్యలు, సిఇఓకు లేఖ అందజేసిన కమిటీ

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న డాక్టర్.బీ.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ మౌళిక సమస్యలు పైనిన్న గురువారం కంటోన్మెంట్ బోర్డు సిఇఓకు లేఖ అందిజేసినబోయిన్పల్లి మార్కెట్ కమిటీచైర్ పర్సన్ రాగిరి హారిక సిఇఓమధుకర్ నాయక్ తో మార్కెట్లోఅంతర్గత రోడ్లు వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కమిషన్ ఏజెంట్లు, మంచినీటి సరఫరా కనెక్షన్ లేక గత కొంత కాలంగా బాధపడుతున్నారు,ఇక అసలు విషయానికి వస్తే భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటే కానీ ఇబ్బందులు తొలగవని, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో అంతర్భాగంగా ఉన్నబోయిన్పల్లి మార్కెట్ పరిస్థితి పై ఫోకస్ చేయాలని, మార్కెట్లోట్రైడర్స్ పన్నులు కడుతున్నాం, సౌకర్యాలు కల్పించడంలో బోర్డు విఫలం అయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అని రాగిరి హారిక పేర్కొన్నారు.అలాగే మరో విషయం సిఇఓ మధుకర్ నాయక్ దృష్టి కి తీసుకెళ్లారు కమిటీ సభ్యులు బకాయిలు లేకుండా పన్నులు కడుతాం,సమస్యలు లేని మార్కెట్ గా తీర్చిదిద్దాల్సిన బాధ్యత బోర్డు పై ఉందన్నారు.మొన్నీ మధ్య కురిసిన వర్షాలకు పైనున్న కాలనీల్లో నుంచి వచ్చిన వర్షం నీళ్లు రోజులు తడపడి ఉండడంతో మార్కెట్లో కమీషన్ ఏజెంట్లు, ఖరీదు దారులకు చుక్కలు చూసారని, ఇప్పటికైనా పైనుంచి వచ్చే మురుగుకి దారి చూపించాలని, లేని పక్షంలో జంటనగరాల ప్రజలకు నిత్యావసర కూరగాయలు అందక కృత్రిమ ఇబ్బందులు ఎదురైయ్యే అవకాశం ఉందన్నారు.అలాగే మార్కెట్లో ఏ నిర్మాణం పనులు చేసినా బోర్డు అనుమతులు తప్పనిసరి అని తెలిసినా, కొంతమంది రహదారి పై నిర్మాణానికి పునాది వేస్తున్న సంబంధిత అధికారులు



పట్టించుకోకపోవడంతో అక్రమ నిర్మాణాలు పెరిగే అవకాశం లేకపోలేదుఅన్నారు.బోయిన్పల్లి మార్కెట్ కమిటీ సమస్యలు విని, సానుకూలంగా స్పందించి వీలైనంత వరకు పరిష్కరిస్తామని, అలాగే సంబంధిత అధికారులతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటాంఅన్నారు సిఇఓ మధుకర్ నాయక్.ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి మార్కెట్ చైర్ పర్సన్ రాగిరి హారిక, వైస్ చైర్మన్ వేణు గోపాల్ రెడ్డి, మార్కెట్ యార్డు ఎంపిక శ్రేణి అధికారి సత్యనారాయణ, గ్రేడ్ త్రీ మహ్మద్ కాజా,సభ్యులు మేడిశెట్ట గిరిధర్, రామకృష్ణ మీన భాస్కర్, నారాయణ ముదిరాజ్, దేవులపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ని కలసిన బల్కంపేట్ ఎల్లమ్మ దేవాలయం ట్రస్ట్ బోర్డు సభ్యులు



సనత్ నగర్ (ప్రశ్న న్యూస్)శ్రీ బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థాన ట్రస్ట్ బోర్డు సభ్యులు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేవాలయంలో జరిగే వివిధ అభివృద్ధి పనుల గురించి మంత్రికి వివరించారు. ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సరాఫ్ సంతోష్, యాదగిరి యాదవ్,ప్రభు గౌడ్,సురేష్ గౌడ్,కూతురు నరసింహ,ఆంజనేయులు యాదవ్,పుష్పలత,అనిల్,యాదగిరి గుప్త,గౌతమ్ రెడ్డి,రోజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హిందూ పబ్లిక్ స్కూల్ సనత్ నగర్‌లో

# ఇన్వెస్టిచర్ వేడుక

**సనత్ నగర్ (ప్రశ్న న్యూస్)** హిందూ పబ్లిక్ స్కూల్ సనత్ నగర్ లో నిర్వహించిన "ఇన్వెస్టిచర్ వేడుక " లో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు బ్యాడ్జీలను ప్రధానం చేసి ప్రసంగించాను.విద్యార్థులకు బాధ్యతలు అందించడం ద్వారా వారికి నాయకత్వ లక్షణాలు, నైపుణ్యం, కమ్యునికేషన్ వంటివి మెరుగుపడి వారిని ఉన్నత స్థానానికి చేరుకునేందుకు దోహదం చేస్తుంది.విద్యార్థులు రేపటి తరానికి నాయకులవ్వాలి.దేశ భవిష్యత్ విద్యార్థులు, యువకుల చేతుల్లో ఉంది. చదువుతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని అన్ని రంగాల్లో ముందుండి ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకుని లక్ష్య సాధనకు తీవ్రంగా శ్రమించి లక్ష్యాన్ని సాధించి ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలి.



## 23 సంవత్సరాల నుండి తప్పించుకొని తిరుగుతున్న ఖైదీని పట్టుకున్న పోలీసులు




వేములవాడ (ప్రశ్నా న్యూస్) 23 సంవత్సరాల నుండి తప్పించుకొని తిరుగుతున్న ఖైదీని వేములవాడ రూరల్ పోలీసులు పట్టుకున్నట్టు ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి పర్యవేక్షణలో సి.ఐ కృష్ణకుమార్ ఆధ్వర్యంలో ఏ.ఎస్.ఐ లాకృతి, సిబ్బంది సంపత్, శ్రీనివాస్, ఎల్లగౌడ్, అంజయ్య లతో ఒక స్పెషల్ టీమ్ ఏర్పాటు చేసి వేములవాడ రూరల్ మండలం నమిలిగుండు పల్లెకు చెందిన సంద్రగిరి లింగయ్య (60) అనే వ్యక్తి భార్యను హత్య చేసిన కేసులో జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తూ 2000 సంవత్సరం లో పెరోల్ మీద జైలు నుండి వచ్చి 23 సంవత్సరం లుగా తప్పించుకొని తిరుగుతున్న సంద్రగిరి లింగయ్య ను ఆధునిక సాంకేతికత ఆధారంగా ఎల్లారెడ్డిపేట్ మండలంలో పట్టుకొని వరంగల్ జైలు కి తరలించడం జరిగిందని ఎస్పీ వెల్లడించారు. వేములవాడ రూరల్ సి.ఐ, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించిన ఎస్పీ అఖిల్ మహాజన్.

## విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి ఎమ్మార్పీఎస్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) రేపు నాల్గో తారీఖున జరగబోయే ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సాధనకై మాదిగల విశ్వరూపం పాలకులకు తెలిసేలా గర్జించాలని, ప్రతి మాదిగ బిడ్డ సింహం వలేసభకు తరలిరావాలని,మన ఐక్యత చూసి ప్రభుత్వాలు నేల కూలాలని,ఏ,బి,సి, డి వర్గీకరణ నే మన ఎజెండా, ఒక్కొక్క దళిత ముద్దు బిడ్డలు ఉద్యమకెరటాలు వలే దుసుకురావలనిఎమ్మార్పీఎస్ జాతీయ క్రమ శిక్షణ కమిటీ ఛైర్మన్ రాగటి సత్యం మాదిగ తెలిపారు.ముఖ్యంగా హైదరాబాద్ మహానగరంలో కన్న బోర్డు పరిధిలో ఉన్న దళితకుటుంబాలే ఎక్కువగా ఉన్నారు కాబట్టి ఎస్సీ రిజర్వేషన్ అయిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న దళిత జాతి కదం తొక్కాలని, రేపు నాల్గో తారీఖున జరగబోయే సమావేశంలో మేధావులు మాట్లాడే మాటలు పాలకుల గుండెల్లో దడ పుట్టిస్తాయని ఎమ్మార్పీఎస్ జాతీయ క్రమ శిక్షణ కమిటీ ఛైర్మన్ రాగటి సత్యం మాదిగ తెలిపారు.అలాగే రేపటి సభకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పాల్గొంటారని రాగటి వెల్లడించారు.అలాగే సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ఏడో వార్డులో జయలక్ష్మి గార్డెన్స్ లో సమావేశంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్ జాతీయ క్రమ శిక్షణ కమిటీ ఛైర్మన్ రాగటి సత్యం మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ జన్నపాల మహేష్ మాదిగ, కంటోన్మెంట్ నియోజకవర్గం నాయకులు ఇటుక కిషన్ మాదిగ, అజిత్ వాల్మీకి,మంద మధుకర్, శ్రీకాంత్, సునీల్, బ్యాగరి నరసింహ మాదిగ,ఉత్తరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధిలో ఎల్లప్పుడూ ముందుంటాః ఎన్.ఎస్.ఆర్

**- ధ్వజస్తంభ ఏర్పాటుకు కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి రూ. 4.25 లక్షల విరాళం**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్‌లోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి(భౌరమ్మ గుడి) ఆలయంలో ధ్వజస్తంభం ఏర్పాటుకు అయ్యే మొత్తం ఖర్చును భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్వయంగా రూ. 4.25 లక్షలు ఆలయ కమీటీ సభ్యులకు గురువారం విరాళంగా అందజేశారు. అనంతరం కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని అతి పురాతనమైన భౌరమ్మ ఆలయంలో తన సహకారంతో ధ్వజస్తంభం ఏర్పాటు చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. దేవాలయాల అభివృద్ధిలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పవన్ శర్మ, గ్రామ పెద్దలు మిద్దెల మల్లారెడ్డి, కైలాష్, అంజయ్య, నాయకులు బుచ్చిరెడ్డి, ఆలయ అధ్యక్షులు సరుగారి సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు శంకరప్ప, బింగి నాగరాజు, ప్రధానకార్యదర్శి మన్నె శేఖర్ ముదిరాజ్, కోశాధికారి వంపుగూడెం ప్రశాంత్ రెడ్డి, గ్రామ నాయకులు, ప్రజలు, భక్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం టీ.ఎస్.ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వంలో విలీనం చేసి దాదాపు 43 వేల మంది ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చిన నేపథ్యంలో ఆర్టీసీ ఉద్యోగులు హర్షధ్వానాలు తెలియజేశారు.దానిలో భాగంగా హయత్ నగర్ డిపో 1,2 నందు



కేసీఆర్,కేటీఆర్,సుధీర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.దానిలో భాగంగా డిపో ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సర్కారు చరిత్రాత్మక నిర్ణయం తీసుకొన్నదని, ఆర్టీసీని సర్కారులో విలీనం చేస్తున్నట్టు ప్రకటించి కార్మికులు,ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిందని సుధీర్ రెడ్డి గారు ఆనందం వ్యక్తంచేశారు.ఒక్క నిర్ణయంతో సీఎం కేసీఆర్ కార్మికుల కన్నీళ్లను తుడిచేశారని పేర్కొన్నారు. సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికులపైనే ఉన్నదని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సామ తిరుమల రెడ్డి,కొప్పుల విఠల్ రెడ్డి,ముద్రబోయిన శ్రీనివాసరావు,జిట్టా రాజశేఖర్ రెడ్డి,సాగర్ రెడ్డి,భవాని ప్రవీణ్ కుమార్,డివిజన్ల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,కటికరెడ్డి అరవింద్ రెడ్డి,చింతల రవికుమార్, మహిళా అధ్యక్షురాలు అంజలిగౌడ్, నాయకులు భాస్కర్ సాగర్,గుడాల మల్లేష్,జగదీష్ యాదవ్ నాయకులు,ఆర్.టీ.సీ.నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# టిడిపి తోనే అభివృద్ధి సాధ్యం

## - ఓజిలి మండలప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్

**ఓజిలి( ప్రశ్న న్యూస్)** ప్రజా అభివృద్ధి టిడిపితోనే సాధ్యమవుతుందని ఓజిలి మండలప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్ పేర్కొ న్నారు. గురువారం ఓజిలి మండలం లోని కురుగొండ గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ జన చైతన్య యాత్ర పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లా డుతూ వైసిపి ప్రభుత్వం నవరత్నాల పేరుతో ప్రజలను మోసం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్, బస్ ఛార్జీలు విపరీతంగా పెంచేశారని వాపోయారు. వైసిపి ప్రభుత్వంలో అక్రమంగా మట్టి తవ్వకాలు, భూ కబ్జాలు, ఇసుక రవాణ పెరిగిపోయాయయని చెప్పారు.రాజకీయ లక్షణాలు లేని జగన్మోహనరెడ్డి కారణంగా రాష్ట్ర పరిపాలన భ్రష్టు పట్టిందన్నారు. అతనికున్నది అవినీతి, అరాచక లక్షణాలేనన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ లక్షల కోట్లు దోచేశాడని, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ లక్షల వేల కోట్ల ఆస్థులు అటాచ్ చేసిందని గుర్తు చేశారు. అటువంటి వ్యక్తికి అధికారం కట్టబెడితే ప్రకృతి వనరులన్నీ దోచేస్తున్నాడని ఆరోపించారు.రాష్ట్రంలో ఏ వర్గమూ వైసీపీ పాలనలో సంతోషంగా లేదని చెప్పారు. యువత నిరుద్యోగంతో అల్లాడిపోతోందని తెలిపారు. ఈ దుర్మార్గ పరిపాలనతో రాష్ట్ర భవిష్యత్ అగమ్యగోచరంగా మారిపోతున్న తరుణంలో మన భవిష్యత్తుకు భరోసా ఇస్తూ చంద్రబాబు మినీ మేనిఫెస్టోను ప్రకటించారని తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకోవడమే లక్ష్యమని చెప్పారు. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని దివాళా తీయించి ఆయన ఆస్తులు పెంచుకున్నాడని ఆరోపించారు. రాష్ట్ర సంపదను జగన్ సొంతసంపదగా మార్చుకుంటున్న కారణంగా ప్రభుత్వం అప్పుల పాలవుతోందన్నారు. రాష్ట్రం తిరిగి కోలుకోవాలంటే, మన భవిష్యత్ బాగుండాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రజల్ని రక్షించాల్సిన నాయకుడు ప్రజా భక్షకుడిగా మారాడని జగన్ రెడ్డిపై మండిపడ్డారు. మద్యాన్ని అడ్డం పెట్టుకుని ప్రజల రక్తం తాగుతున్నాడని ఆరోపించారు. జగన్ పాలనలో ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఇసుక మాఫియా, మట్టి తవ్వకాలతో అరాచకం సృష్టిస్తున్నారని ఆరోపించారు.ప్రశ్నించిన నాయకుల పైనే కాదు.. మీడియా పైనా అక్రమ కేసులు, వేధింపులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి అవినీతి, అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలలోకి వెళ్ళాలని ఆయన పిలుపునిచ్చారు. టిడిపి అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని ఆయన అన్నారు. అది తప్పు ఇదిగో మన మినీ మేనిఫెస్టో.. ఈ పథకాలను ప్రజలలోకి తీసుకు వెళ్ళండి.. వైసీపీ పథకాలను తలదన్నే పథకాలు మనం అమలు చేస్తామని ప్రజలకు వివరించమని ఆయన పిలుపునిచ్చారు.సంక్షేమ పథకాల అమలు ప్రారంభమైందే తెలుగుదేశంతో అని చెప్పారు. టిడిపి అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలను రద్దు చేస్తారని వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆయన తప్పుబట్టారు. వృద్ధులకు, వితంతువులకు పెన్షన్లు ఇచ్చింది తెలుగుదేశం, పేద వారికి పక్కా ఇళ్ళు ఇచ్చింది తెలుగుదేశం.. పేదలకు సగం ధరకే అన్ని రకాల వస్తువులు ఇచ్చింది తెలుగుదేశం.చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తరువాత మరిన్ని సంక్షేమ పథకాలను ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. ఎస్సీ, బిసిలకు, కాపులకు చంద్రబాబు అమలు చేసిన పథకాలను ఆయన గుర్తు చేశారు.మీని మేనీఫెస్టోలో సూపర్ సిక్స్ హామీల గురించి వివరించారు. ముఖ్యంగా చంద్రబాబు ప్రకటించిన తల్లికి వందనం, మహాశక్తి, దీపం పథకం కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు వరమని ఆమె చెప్పారువైసీపీ పాలనలో జగన్ రెడ్డి రాష్ట్రాన్ని దివాళా తీయించి ఆయన ఆస్తులు పెంచుకున్నాడని ఆరోపించారు. జగన్ ఒక రాజ్యాంగ వ్యతిరేక శక్తి అని మండిపడ్డారు. అమరావతి రాజధాని విచ్ఛిన్నానికి జగన్ చేపట్టిన చర్యలను తప్పుబట్టారు. మూడు రాజధానుల అధికారం జగన్ రెడ్డికి లేకున్నా అమరావతి రాజధాని విధ్వంసానికి జగన్ కుట్ర పన్నుతున్నాడని విమర్శించారు.రాష్ట్ర సంపదను అతని సంపదగా మార్చుకుంటున్న కారణంగా ప్రభుత్వం అప్పుల పాలవుతోందన్నారు. రాష్ట్రం తిరిగి కోలుకోవాలంటే, మన భవిష్యత్ బాగుండాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. జగన్ రెడ్డికి కూడా ప్రజా తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. జగన్ రెడ్డి, అతని అనుచరగణం దోచుకున్న లక్షల కోట్ల రూపాయలను వెనక్కు తెచ్చి రైతులు, మహిళలు, యువత, పేదలు అందరికీ సంక్షేమ పథకాలు పంచిపెడతామని ఆయన తెలిపారు.ప్రజలలో పొదుపు



అలవాటును ప్రోత్సహించి ప్రభుత్వ భాగస్వామ్యంతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. జగన్ పాలనా వైఫల్యం కారణంగా ప్రజలపై 13 లక్షల కోట్ల భారం పడిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ సంక్షేమ పథకాల అమలులో కూడా ఆర్థిక అక్రమాలకు పాల్పడ్డాడని, అప్పులు తెచ్చి పేదవాడి పేరు అడ్డం పెట్టుకుని సొంత ఖజానాకు తరలించుకున్నాడని ఆరోపించారు.2024లో టిడిపి జెండా ఎగరడం ఖాయమని జోష్యం చెప్పారు. భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ అధినేత చంద్రబాబు ఆరు సంక్షేమ పథకాలను టిడిపి మినీ మేనిఫెస్టో లో ప్రవేశపెట్టాడని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పైఉందన్నారు. సైకో పోవాలంటే సైకిల్ రావాలని పిలుపునిచ్చారు.వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేయాలని కోరారు.

### బస్తీ దవాఖానలో నులి పురుగు

# నివారణ మాత్రలు పంపిణీ



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** మియాపూర్ డివిజన్ నడిగడ్డ తండాలో జాతీయ నులిపురుగుల నిర్వహణ దినోత్సవం పురస్కరించుకొని నడిగడ్డ తాండలో బస్తీ దవా ఖానలో మెడికల్ ఆఫీసర్ నీలిమా తో ఆశ వర్కర్ ఇ. వనిత పిల్లలను సమీకరించి ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ నీలిమా మాట్లాడుతూ నులి పురుగు వలన పిల్లలకు రక్తహీనత సరైన ఎదుగుదల ఉండదని వీటిని నియంత్రించి ఆరోగ్య సమాజ నిర్మాణానికి పునాది వేయాలని అన్నారు. ఆల్బ%శీ% డోజల్ మాత్రాల వల్ల ఎటువంటి హాని ఉండదని, నులిపురుగులను అరికట్టడానికి ఒకటి నుంచి 19 సంవత్సరాల లోపు వారు ప్రతి ఒక్కరూ మాత్రలు వేసుకోవాలానీ సూచించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత ఉండాలని ప్రజలను సూచించారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ ఈ వనిత, దేవనూరి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

## - పెద్దపెల్లి జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి ఆయేషా ఫాతిమా



**మంథని( ప్రశ్న న్యూస్ )** మంగళవారం మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్ ప్రెస్స్ నోట్ ద్వారా మంథని లోని ప్రజానీకానికి ఏమీ తెలియజేయాలి అనుకున్నారో అది చదువుకున్న సామాన్యులకు మాత్రం అర్థం కాలేదని నేను భావిస్తున్నానని పెద్దపెల్లి జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి ఆయేషా ఫాతిమా ఒక ప్రకటనలో పేర్కొన్నారు.నిధులు తెచ్చింది మేమే అనే శీర్షికతో వివిధ పత్రికల్లో మంథని శాసనసభ్యుల లెటర్ ప్యాడ్ పై జూలై 31న ప్రచురిస్తూ వారి అవివేక జ్ఞానం బహిర్గతం చేసుకున్నారు. మొదటి అంతస్తు నిర్మాణ నిధి కేటాయింపు గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న వ్యాపార సముదాయం శిథిలావస్థ రిపేర్ గురించి నిధుల మధ్య తేడా తెలియకుండా ఉన్నత మైన పదవిలో ఉన్న మీరు ప్రజా సమస్యలను ఎలా అర్థం చేసుకుంటారో తెలియడం లేదు. ముమ్మాటికీ మేము కాంగ్రెస్ పార్టీ నుండి గత నెలలో మొదటి అంతస్తు నిర్మాణ నిమిత్తం 35 లక్షలు కేటాయింపు విషయమై మా యొక్క పోరాట ఫలితం, మా శ్రమ వలన వచ్చాయి అని ఎన్నడూ ఎక్కడ అనలేదు.సుమారు 40 సవత్సరరాల పైబడి ఉన్న వ్యాపార భవన సముదాయము గ్రౌండ్ ఫ్లోర్ లో రిపేర్ చేయకుండా మొదటి అంతస్తు నిర్మాణం చేస్తే నిర్మాణ దశ లేదా నిర్మాణానంతర గ్రౌండ్ ఫ్లోర్ కి ప్రమాదం పొంచి ఉన్నదని గ్రహించాము . తక్షణమే ఇచ్చట వ్యాపార సముదాయ వ్యాపారస్తుల, మంథని మేధావుల సూచనల మేరకు కేవలం గ్రౌండ్ ఫ్లోర్ రిపేరు కోసం కలెక్టర్ కు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఫోన్ ద్వారా కాంప్లెక్స్ యొక్క పరిస్థితిని వివరించడం జరిగింది. తదుపరి కలెక్టర్ సూచనల మేరకు మరమ్మత్తు నిమిత్తం గ్రాండ్ కేటాయించాలని కోరడం జరిగింది.ఈ విషయమై నిజా నిజాలు అర్థం చేసుకోకుండా బి ఆర్ నాయకులు మంథని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. మీరే మేధావులు అనుకొని మీ నాయకుని మెప్పుల కోసం మా నాయకుని అభివృద్ధి పనుల విషయమై తప్పుడు ప్రచారం చేస్తే ప్రజా దర్బార్ లో మిమ్మల్ని ప్రశ్నించడం ఖాయం అని హెచ్చరించారు. ఇకనైనా ఇలాంటి తప్పుడు ప్రచారాలు మానుకొని ప్రజాసేవ చేయాలని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి గత సంవత్సరం వరద వలన నష్టపోయిన వారిని ఆదుకునే కార్యక్రమం చేయండని హితవు పలికారు.

### పిల్లలకు శాపంగా మారిన

# అక్షయపాత్ర భోజనం..!!

**- పాఠశాలను సందర్శించి విద్యార్థులను అడిగి తెలుసుకున్న!!**

**- టీపీసీసీ అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** నర్సాపూర్ మండలాల్లోని పల్లు పాఠశాలలను సందర్శించి అక్షయపాత్ర ద్వారా అందించే మధ్యాహ్న భోజనం ఎలా ఉందని విద్యార్థులతో అడిగి తెలుసుకున్న టిపిసిసి రాష్ట్ర ప్రతినిధి ఆంజనేయులు గౌడ్. వారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో 'అక్షయ పాత్ర' విఫలం విఫలమయిందని అన్నారు. అక్షయపాత్ర ద్వారా పంపించేది ఉడికి ఉడికని అన్నం, నీళ్ల చారు విద్యార్థులు తినలేక పోతున్నారని వాపోయారు. విద్యార్థులకు గుడ్డు కూడా సరఫరా చేయడం లేదు.ఈ విదంగా ఉంటే విద్యార్థులు అనారోగ్య సమస్యలు తలెతే అవకాశం ఉన్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్షయపాత్రుదారు ప్రతి పాఠశాలకు రోజుకొక మెనూ ఉన్న దాన్ని పట్టించుకోవడంలేదని అన్నారు. ఇదే విషయాన్ని జోనల్ ఆఫీసర్ హరిప్రసాద్ మరియు డిఇఓ తో ఫోన్లో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మండల్ ఉప్ప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు అశోక్ గౌడ్ మెదక్ జిల్లా యుత్ కాంగ్రెస్ నాయకులు శివప్రసాద్ గౌడ్ నర్సాపూర్ మండలం ఓబీసీ సెల్ కార్యదర్శి మహేష్ గౌడ్ రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన..!!!

**- టీపీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ.**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )చిన్న శంకరంపేట్ మండలం చెన్నాయిపల్లి గ్రామానికి చెందిన అత్తెల్లి మంగమ్మ కొద్దీ రోజుల క్రితం అనారోగ్యంతో మరణించింది.ఆమెకొడుకురాజు12సంవత్సరాలు,వాళ్ళ అమ్మమ్మ(పోచమ్మ) తాతయ్య (చిన్న మల్లయ్య)దగ్గర ఉన్నాడు.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పిసిసి అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ వారికి ఆర్థిక సహాయం అందించారు మ్యాడం బాలకృష్ణ తో పాటు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు అశోక్ నాయక్, చిన్న శంకరంపేట వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, ఎంపిటిసిలు శివకుమార్ ప్రసాద్, స్వామి,చెన్నయ్ పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివరాజు,8వ వార్డ్ మెంబర్ అతేల్లి రామకృష్ణ, బండారి మల్లేశం, గంట యాదగిరి, గంట కిష్టయ్య, చింతల శివలింగం,మెదక్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సల్మాన్,చిన్న శంకరంపేట మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్, మల్లె యాదగిరి, మెదక్ పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ చౌదరి,కమ్మరి నాగరాజు పెండల రాములు దాతారం కోటిరాజు బాలరాజ్‌గౌడ్ యాదగిరి పల్లె మధు చింతకింది నవీన్ కుమార్ మన్నె నర్సిములు మరియు స్థానిక నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యానికి జాగ్రత్తలు తప్పనిసరి : ఎంపీపీ బాధవత్ శాంతి

**- - నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణి**



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) చిన్నారుల్లో శారీరక, మానసిక ఎదుగుదలను నిరోధించే సూక్ష్మజీవులు (పరాన్న జీవులు) నులి పురుగులనీ ఇవి పిల్లలు తీసుకున్న ఆహారం నుంచి పోషకాలను గ్రహించి వారిని శక్తిహీనులుగా మారుస్తాయని పిల్లల ఆరోగ్యానికి జాగ్రత్తలు తప్పనిసరని చుంచుపల్లి ఎంపీపీ బాధవత్ శాంతి అన్నారు. మండల పరిధిలోని బాబుక్యాంప్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శాంతి మాట్లాడుతూ.. పిల్లల కడుపులో నులిపురుగుల ప్రక్రియ వల్ల పోషకాహార లోపం, ఆకలి మందగించడం, కడుపునొప్పి, శక్తిహీనత వంటి సమస్యలు వస్తాయని అన్నారు. 1-19 వయస్సు ఉన్న పిల్లలు కొందరు పౌష్టికాహార లోపంతో బాధపడుతుంటే ఇంకొందరు నులి పురుగుల బారిన పడి అనారోగ్యం పాలవుతున్నారని చిన్న వయస్సులోనే పిల్లల్లో నులి పురుగులను నివారిస్తే వ్యాధి నిరోధకత పెరిగి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయవచ్చని అన్నారు. ఈ నేపథ్యంలో జాతీయ ఆరోగ్య సంస్థ చిన్నారుల్లో ఆరోగ్యకరమైన లక్షణాలను పెంపొందించేందుకు నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నదని పేర్కొన్నారు. కొన్ని జాగ్రత్తలు పాటిస్తే నులి పురుగుల వ్యాప్తిని నియంత్రించడం సాధ్యమేనన్నారు. చిన్న పిల్లలు ఎప్పటికప్పుడు గోళ్లను కత్తిరించుకోవడం, శుభ్రమైన నీటిని తాగడం, ఆడుకునేటప్పుడు చెప్పులు ధరించడం, ఆహారం తీసుకునే ముందు, మల విసర్జన అనంతరం చేతులు, కాళ్లు సబ్బుతో కడుక్కోవడం, మంచి ఆహారం తీసుకోవడం, పండ్లు, ఆహార పదార్థాలపై మూతలు ఉంచడం వంటి జాగ్రత్తలు పాటిస్తే నులి పురుగుల వ్యాప్తిని నియంత్రించవచ్చని అన్నారు. ఆల్బెండజోల్ మాత్రలను పిల్లలకు అందించడం ద్వారా కూడా వీటిని నియంత్రించవచ్చని, ఈ మాత్రలతో నులి పురుగులతో పాటు ఏలిక పాములు, కొంకి పురుగులను సైతం నిర్మూలించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్, ఉపసర్పంచ్ శ్రీను, వైద్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా చెక్కు పంపిణీ



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) ప్రమాదవశాత్తు కౌడిపల్లి మండలం కంచన్ పల్లి గ్రామానికి చెందిన దుంపల మల్లేశం అతని భార్య పిల్లలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కుటుంబ సభ్యులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో శ్రీరామ్ శ్రీ లైఫ్ పాలసీ ఉండడంతో నామిని అయిన వారి తల్లి దుంపల బూదెమ్మకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నాగ వేందర్ రావు చేతుల మీదుగా రూ.13 లక్షల 91 వేల 821 బీమా చెక్కును అందజేశారు. అనంతరం నామిని కి ప్రతి నెల 14సంవత్సరాల వరకు ఉచితంగా 3600 వేల పెన్షన్ సదుపాయం లభిస్తుంది. ఏజిఎం నాగవేందర్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పాలసీ పొందితే ప్రమాదవశాత్తు బీమా దారునికి ఏదైనా జరిగితే కుటుంబ సభ్యులకు వచ్చే డబ్బులతో సహాయంగా ఉంటుందన్నారు. మృతుడు దుంపల మల్లేశం మార్చి 8న పాలసీ తీసుకోగా జూన్ 3న మూడు నెలల లోపే పాలసీ క్లైమ్ డబ్బులు అందజేయడం జరిగిందన్నారు.భీమా దారునికి ప్రమాదం జరిగిన జరగకున్నా పాలసీ కంప్లీట్ అయితే డబ్బులు ఇస్తామన్నారు. ఇది చాలామందికి సహాయంగా ఉంటుందన్నారు. ముఖ్యఅతిథిగా ఎస్సై శివప్రసాద్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నో కారణాలవల్ల ప్రమాద వశాత్తు మృతి చెందుతున్న క్రమంలో ఇలాంటి పాలసీలు తీసుకుంటే ప్రజలకు మేలు జరుగుతుందని, కనీసం వారి కుటుంబాలకైనా భరోసా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ బ్రాంచ్ మేనేజర్ రత్నాకర్, డెవలప్మెంట్ ఆఫీసర్ రాయగిరి, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రవీణ్ గౌడ్, ఎంపీటీసీ శివయ్య, సర్పంచ్ రజనీ సుధాకర్, సదాశివ పల్లి సర్పంచ్ శోభా నర్సింగ్ రావు, బూరుగడ్డ సర్పంచ్ తాటి అంజమ్మ నరసింహులు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్లు, సాయి ప్రసాద్, ఆంజనేయులు, రవి గౌడ్,సల్మాన్ , మల్లేశం, కుమార్, అభిలాష్ రెడ్డి ఉన్నారు.

# రైతు బాంధవా వందనం

**- కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా గురువారం మెదక్ పట్టణం రాందాస్ చౌరస్తాలో బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు యం. గంగాధర్ ఆధ్వర్యంలో నాయకులు, రైతులు సీఎం కేసీఆర్ చిత్రపటానికిపాలాభిషేకంనిర్వహించారు.ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు బాంధవుడని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్,మార్కెట్ కమిటి చైర్మన్ బట్టి. జగపతి,మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ అన్నారు. వ్యవసాయాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పునరుద్ఘాటించారు.ఎన్ని కష్టాలొచ్చినా రైతుల సంక్షేమం కోసం ఇచ్చిన మాట మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ కట్టుబడి రైతులకు రుణమాఫీ చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ అకిరెడ్డి.కృష్ణారెడ్డి,కిషోర్, జయరాజ్,ఆర్ కె.శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉమర్,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు అంజగౌడ్, నాయకులు గూడూరి.అరవింద్, మధుసూదన్ రావు,మోచి. కిషన్ కసాపురం మధు, కొండ.శ్రీను,బాణీ,జుబేర్, సంగా.శ్రీకాంత్,నగేష్, బీఆర్ఎస్వి నాయకులు కసాపురం కిరణ్, బత్తుల. ప్రసాద్,సురేశ్,సోను అరుణ్, సాయిబాబా, దిలీప్, చందు,వినయ్, హాసన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న



# ఫ్యామిలీతో మోదీని కలిసిన బండి

పార్టీని అధికారంలోకి తీసుకు రావాల్సి ఉన్నందున మరింత కష్టపడి పని చేయాలని సూచించారు. అందర్నీ కలుపుకుని ముందుకు సాగుతూ ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సందర్భంగానే బండి సంజయ్ కుటుంబ సభ్యులంతా ప్రధాని మోదీతో కలిసి ఫొటోలు దిగారు. అప్పుడు ఏం చదువుతున్నారు, ఎలా ఉన్నారంటూ బండి కుమారులను యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇదే విషయాన్ని బండి సంజయ్ ట్విటర్ వేదికగా తెలిపారు. ప్రధాని మోదీతో తన కుటుంబ సభ్యులు కలిసి దిగిన ఫొటోలను షేర్ చేశారు. ఈరోజు తాను జీవితాంతం గుర్తుంచుకోవాల్సి రోజు అంటూ రాసుకొచ్చారు. తన కుటుంబ సభ్యుల కోసం ప్రధాని కేటాయించిన ప్రతీ సెకను తనకు చాలా ప్రత్యేకమని చెప్పుకొచ్చారు. ఇదే తనకు అసలైన బహుమతి అంటూ వివరించారు.

# అసెంబ్లీ సమావేశాలు 3 రోజులే

వెల్లడించింది. అయితే, కాంగ్రెస్ ఇందుకు ఒప్పుకోలేదు. 20 రోజుల పాటు సమావేశాలు నిర్వహించాలని కాంగ్రెస్ కోరింది. ఈ సమావేశాల్లో సుమారు 10 బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం ఉందని సమాచారం.

### బీజేపీని పిలవకపోవడంపై ఈటల అసహనం

అసెంబ్లీలో జరిగిన బీఏసీ సమావేశానికి బీజేపీని ఆహ్వానించకపోవటం ఏంటని ఆ పార్టీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. మీడియాతో మాట్లాడిన ఆయన గతంలో ఒక సభ్యుడు ఉన్న లోక్ సత్తా పార్టీని కూడా బీఏసీకి పిలిచేవారని గుర్తు చేశారు. సమైక్య పాలకులకు ఉన్న సోయి తెలంగాణ ప్రభుత్వానికి లేదని అన్నారు. ప్రస్తుతం బీజేపీలో ముగ్గురు సభ్యులు ఉన్నారని అన్నారు.

### మూడు రోజులే జరపడం సిగ్గుచేటు - ఈటల

మూడు రోజులు మాత్రమే అసెంబ్లీని జరపడం సిగ్గుచేటని ఈటల రాజేందర్ అన్నారు. ఆరు నెలలకు ఒకసారి సభ జరగాలి కాబట్టి నామమాత్రంగా పెడుతున్నారని, అసలు ప్రభుత్వానికి ప్రజా సమస్యలు చర్చించాలన్న సోయి లేదని ఈటల అన్నారు.

### అసెంబ్లీ ముట్టడికి యత్నం

అసెంబ్లీ ముట్టడికి యూత్ కాంగ్రెస్ నేతలు యత్నించారు. యూత్ కాంగ్రెస్ నేతల్ని అసెంబ్లీ ఎదుట పోలీసులు అడ్డుకున్నారు. హామీల ప్రకారం నిరుద్యోగ భృతి వెంటనే ఇవ్వాలని ఉద్యోగాల భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి యూత్ కాంగ్రెస్ నేతలు పిలుపు ఇచ్చారు. అసెంబ్లీ వైపు దూసుకొస్తున్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డితో, నగర అధ్యక్షుడు మోటా రోహిత్ పాటు ఇతర నేతలను పోలీసులు అడ్డుకున్నారు.

# సామూహిక ఖననానికి తాత్కాలిక బ్రేక్

వాయిదా వేయాలని కోరింది వారి అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుంటే మమ్మల్ని అనుమతిస్తామని అభ్యర్థించారు. అదే ప్రదేశంలో ఖననం చేయడానికి ప్రభుత్వం భూమిని చట్టబద్ధం చేస్తుందని తెలిపింది, మిజోరాం ముఖ్యమంత్రి నుంచి కూడా ఇదే అభ్యర్దన వచ్చింది' అని ఆదివాసీ గిరిజన నాయకుల ఫోరం ఒక ప్రకటనలో తెలిపింది.'అర్ధరాత్రి వివిధ వర్గాలతో జరిగిన సుదీర్ఘ చర్చల తర్వాత ఐదు డిమాండ్లపై లిఖితపూర్వక హామీ ఇస్తే హోమ్ మంత్రిత్వ శాఖ అభ్యర్థనను పరిశీలించాలని మేం నిర్ధారణకు వచ్చాం కార్యక్రమం ప్రారంభానికి ముందు కేంద్ర హోం శాఖ మాకు రాతపూర్వక హామీని ఇవ్వడంలో విఫలమైతే ప్రణాళిక ప్రకారం సామూహిక ఖననాన్ని కొనసాగిస్తాం. హోమ్ మంత్రిత్వ శాఖ మా డిమాండ్‌కు రాతపూర్వక హామీ ఇస్తే మేము కొద్ది రోజులు వాయిదా వేస్తాం'అని పేర్కొంది.ఆదివాసీ గిరిజన సంఘంప్రతినిధి గింజా వాల్జాంగ్ మాట్లాడుతూ 'మా ఐదు ప్రధాన డిమాండ్లు ఖనన ప్రదేశాన్ని చట్టబద్ధం చేయడం, కుకీ-జో కమ్యూనిటీల భద్రత కోసం అన్ని కొండ ప్రాంత జిల్లాల్లో మైతీలున్న దళాలను మోహరించకూడదు, ఇంఫాల్‌లో పడి ఉన్న కుకీ-జో కమ్యూనిటీల మృతదేహాలను చురచంద్‌పూర్‌కు తీసుకురావాలి, మా రాజకీయ డిమాండ్ - మణిపూర్ నుంచి పూర్తిగా వేరుచేయడం వేగవంతం చేయాలి ఇంఫాల్‌లోని గిరిజన జైలు ఖైదీలను భద్రత కోసం ఇతర రాష్ట్రాలకు తరలించాలి' అని కోరారు.దీనిపై హోం మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. 'మణిపూర్‌లో జాతుల మధ్య జరిగిన వైరంలో చనిపోయినవారి మృత దేహాల అంతిమ సంస్కారాలు అంశాన్ని భారత ప్రభుత్వం పరిశీలిస్తోంది. శాంతి, మత సామరస్యాన్ని కొనసాగించాలని భారత ప్రభుత్వం సంబంధిత అందరికీ విజ్ఞప్తి చేస్తుంది. ఏడు రోజుల వ్యవధిలో అన్ని పార్టీలు సంతృప్తి చెందేలా పైన పేర్కొన్న సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించే ప్రయత్నాలకు హామీ ఇస్తుంది' అని పేర్కొంది. చురచంద్‌పూర్ జిల్లాలోని హావోలై ఖోపి సమీపంలోని ఎస్ బోల్జాంగ్‌లో సామూహిక ఖననం జరగనుంది. గిరిజన సంఘాల మూలాల ప్రకారం అంత్యక్రియల కోసం తీసుకెళ్లాల్సిన 35 మృతదేహాల్లో కొన్ని దాదాపు మూడు నెలలుగా మార్చురీలో ఉన్నాయి. చురచంద్‌పూర్‌లో జరిగే కార్యక్రమానికి గిరిజనులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉంది. ప్రతిస్పందనగా పరిసర ప్రాంతాల్లో హింస చెలరేగకుండా స్థానిక పోలీసులు అదనపు భద్రతా బలగాలను రప్పించారు.

# కరవుసీమలో సిరులు

ఈ ప్రాజెక్టు తీసుకొచ్చానని చెప్పారు. కేవలం ఆరు నెలల్లోనే గొల్లపల్లి ప్రాజెక్టును పూర్తి చేసి కియా పరిశ్రమకు నీళ్లు ఇచ్చామని చంద్రబాబు వివరించారు. ఇక్కడి కరవు సీమలో కియా పరిశ్రమ సిరులు పండిస్తోందని, ఇది పూర్తిగా టీడీపీ విజయమే అని అన్నారు.కియా కార్ల అమ్మకాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రూ.వేల కోట్ల ఆదాయం వస్తుందని అన్నారు. కియాలో 10 లక్షల కార్లు ఉత్పత్తి చేసిన సందర్భాన్ని ఘనంగా జరుపుకున్నారని, ఆ సమయంలో బాలయ్య సాంగ్ పెట్టి మాత్రమే అందరూ డాన్స్ చేశారని గుర్తు చేశారు. కియా పరిశ్రమ వల్ల 13 వేల మందికి నేరుగా, మరో 50 వేల మందికి పరోక్షంగా ఉపాధి దొరికిందని వివరించారు. వైఎస్ఆర్ సీపీ అధికారంలోకి వచ్చిన ఐదు సంవత్సరాల్లో ఒక రోడ్డైనా వేశారా అని ప్రశ్నించారు. భావితరాలకు ఏం కావాలో అని ఆలోచించేది తన విధానమని, విధ్వంసం చేయడం ముఖ్యమంత్రి జగన్ విధానమని అన్నారు.స్థానిక ఎంపీ గోరంట్ల మాధవ్ పైన కూడా చంద్రబాబు సెటైర్లు వేశారు. ఆయన ఎప్పుడు బట్టలు విప్పి రోడ్డుపైకి వస్తాడేమోనని తనకే భయం వేస్తోందని ఎద్దేవా చేశారు. ఆయన ది గ్రేట్ ఎంపీ అని ఎగతాళి చేశారు. "బట్టలు విప్పేసి సరసాలు ఆడతారు. ఫోన్లో మాట్లాడుతారు. అలాంటి వెధవలంతా ఎంపీలు అయ్యారు. కియా పరిశ్రమ వద్దకు వచ్చి తుపాకీ చూపించి బెదిరింపులకు గురిచేస్తారు. మీ కథ తెలుస్తానని బెదిరిస్తారు. ఏం తెలుస్తావయ్యా నువ్వు..?" అని చంద్రబాబు మాట్లాడారు.

# భేటీ వెనుక మతలబేంటీ.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలంగాణలో ఈరోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. అయితే పలు ఆసక్తికర సన్నివేశాలకు అసెంబ్లీ వేదికైంది. మంత్రి కేటీఆర్ బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ దగ్గరికి వెళ్లి ఆప్యాయంగా పలకరించటమే కాకుండా ఆత్మీయంగా ఆలింగనం కూడా చేసుకున్నారు. ఇప్పుడు ఇది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం కాగా మరో విషయం కూడా తెగ చర్చించుకుంటున్నారు. అదేంటంటే కేటీఆర్‌తో కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్, సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి ప్రత్యేక భేటీ. అసెంబ్లీ సమావేశాలకు హాజరైన మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే జగ్గారెడ్డి అసెంబ్లీ ఆవరణలో ఆప్యాయంగా పరకరించుకున్నారు. అంతేనా వాళ్లిద్దరి మధ్య సరదా సంభాషణ కూడా నడిచిందండోయ్.అయితే ఎమ్మెల్యే జగ్గారెడ్డి, టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు మామిల్ల రాజేందర్ కలిసి అసెంబ్లీ ఆవరణలో వెళ్తుండగా మంత్రి కేటీఆర్ చూసి వాళ్లను మాట్లాడించారు. ఈ క్రమంలో టీ షర్ట్‌లో ఉన్న జగ్గారెడ్డిని చూసి "పిల్లలతో కలిసి తిరిగితే ఎట్ల అన్న?" అని కేటీఆర్ సరదాగా అనగా "టీ షర్ట్ వేసుకుంటే పిల్లలమైపోతామా?" అంటూ జగ్గారెడ్డి నవ్వుతూ సమాధానమిచ్చారు.

అయితే "మీ ఇద్దరికీ దోస్తాన్ ఎక్కడ కుదిరింది" అంటూ మామిల్ల రాజేందర్‌ను కేటీఆర్ ఆసక్తితో అడిగారు. దానికి "మాది ఒకటే కంచం ఒకటే మంచం" అంటూ రాజేందర్ బదులిచ్చారు. అది విన్న వెంటనే "మరి ఈసారి జగ్గారెడ్డిని గెలిపిస్తావా.?" అని కేటీఆర్ ప్రశ్నించారు. "సంగారెడ్డిలో జగ్గారెడ్డిని గెలిపించుడే మన దగ్గరకు పట్టుకొచ్చుడే" అంటూ రాజేందర్ సమాధానమిచ్చారు. దీంతో ఈ ఆసక్తికర చర్చ ఇప్పుడు ఇరు పార్టీల శ్రేణుల్లో హాట్ టాపిక్‌గా మారింది.అనంతరం మంత్రి కేటీఆర్‌తో జగ్గారెడ్డి ప్రత్యేకంగా భేటీ కూడా అయ్యారు. అసెంబ్లీలోని మంత్రి కేటీఆర్ ఛాంబర్‌లో పలువురు నేతలతో కలిసి జగ్గారెడ్డి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కీలక అంశాలు చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. అయితే ఇప్పటికే జగ్గారెడ్డి పలుమార్లు బీఆర్ఎస్ నేతలతో సమావేశం కాగా ఆయన పార్టీని వీడుతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. అయితే ఆ ప్రచారాన్ని ఆయన ప్రతీసారి ఖండిస్తున్నారనుకోండి అది వేరే విషయం.

కానీ ఇప్పుడు మళ్లీ కేటీఆర్‌తో భేటీ కావటంతో ఆ వార్తలు మళ్లీ తెర మీదికి వచ్చాయి.అయితే ఈ భేటీపై స్పందించిన జగ్గారెడ్డి తాను మాత్రం మర్యాదపూర్వకంగానే కేటీఆర్‌తో సమావేశమైనట్టుగా చెప్తున్నారు. కానీ ఈ భేటీకి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుండగా నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. "అంటే జంప్ కన్ఫార్మేనా.?" అంటూ కామెంట్లు చేస్తున్నారు. జగ్గారెడ్డి ఎప్పటి నుంచో కాంగ్రెస్ నాయకత్వంపై అసంతృప్తిగా ఉంటుండగా బహిరంగంగానే నాయకత్వంపై విమర్శలు చేయటం, అప్పుడప్పుడూ ఇలా అధికార పార్టీ మంత్రులతో భేటీ కావటం వల్ల ఆయన పార్టీ మారుతున్నారన్న వార్తలు తెగ చక్కర్లు కొడుతున్నాయి. జరిగిన ఆసక్తికర పరిణామాలు ఆ వార్తలకు బలం చేకూరేలా చేస్తున్నాయని ఇరు పార్టీల శ్రేణుల్లో చర్చ జరుగుతోంది.

# జగన్‌కు సర్కార్‌కు ఎదురుదెబ్బ

ప్రభుత్వం తామే నిర్ణయించిన భూమి విలువ రూ. 345 కోట్లు సిఆర్డిఏ కు చెల్లించలేదని హైకోర్టు ధర్మాసనం మరో కారణంగా తెలిపింది. మూడో కారణంగా మొత్తం ఖర్చు 1500 - 2000 కోట్లు స్థలాలు/ ఇల్లు తీర్పు వ్యతిరేకంగా వస్తే ఎవరు దీనికి భాధ్యత ? వహిస్తారని ప్రశ్నించింది. ప్రజల సొమ్ము దుర్వినియోగం చేస్తుంటే కోర్టు చూస్తూ ఊరుకోదని స్పష్టం చేసింది.

### సుప్రీంకోర్టు తీర్పు వ్యతిరేకంగా వస్తే ప్రజాధనం వృధా

అమరావతి తీర్పు లో కూడా ఆప్పటి వరకు చేసిన ఖర్చు వృధా అవుతుందని కోర్టు చెప్పిందని ధర్మాసనం తెలిపింది. సిఆర్డిఏ నిబంధనల ప్రకారం భూమి కోల్పోయిన వారికి హౌసింగ్ కోసం 5 శాతం భూమి కేటాయించారని కానీ బయట వారికి స్థలాలు ఇస్తామని తెచ్చిన సవరణలు చర్చనీయాంశంగా ఉన్నాయన్నారు. ఈ పరిస్థితులలో ఇళ్ళ నిర్మాణం అనుమతించ లేమని ధర్మాసనం స్పష్టం చేసింది. సుప్రీం లో కేసులు తేలిన తరువాత మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని తీర్పు చెప్పింది.

### సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఏపీ ప్రభుత్వం

ఇళ్ల నిర్మాణం విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు విషయంలో సుప్రీంకోర్టుకు వెళ్లాలన్న యోచనలో ఏపీ ప్రభుత్వం ఉంది. ఈ మేరకు న్యాయవర్గాలతో సంప్రదింపులు జరుపుతున్నారు. రేపోమాపో సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది. అయితే అమరావతి పిటిషన్లన్నింటిపై వచ్చే డిసెంబర్ లో విచారణ జరగాల్సి ఉంది. ఈ పిటిషన్లను కూడా అప్పుడే విచారణ చేస్తామని సుప్రీంకోర్టు చెబితే ఇళ్ల నిర్మాణం చేపట్టడానికి అవకాశం ఉండదు. అందుకే న్యాయపరంగా ఎలా ముందుకెళ్లాలన్న దానిపై ప్రభుత్వం విస్తృతంగా చర్చలు జరుపుతోంది.

# తెలంగాణ రైతు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం

ఆర్థిక మంత్రి హరీశ్ రావు కూడా ట్విట్టర్ వేదికగా స్పందించారు. 'అన్నదాతలను ఆర్థికంగా మరింత బలోపేతం చేసే లక్ష్యంతో సీఎం కేసీఆర్ రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఈ రోజు రూ.37 వేల నుంచి రూ.41 వేల మధ్యన ఉన్న రుణాలు మాఫీ చేసేందుకు గాను ఆర్థికశాఖ రూ.167.59 కోట్లు విడుదల చేసింది. దీని ద్వారా 44,870 మంది రైతులకు లబ్దిచేకూరనుంది. బీఆర్ఎస్ అంటే రైతు సంక్షేమ పార్టీ అని మరోసారి నిరూపితం అయ్యింది' అని హరీశ్ రావు పేర్కొన్నారు. కాగా, రైతులకు ఇచ్చిన హామీ మేరకు పంటరుణాల మాఫీని పూర్తిచేయనున్నట్లు సీఎం కేసీఆర్ బుధవారం ప్రకటించిన విషయం తెలిసిందే. రూ.లక్షలోపు రైతుల పంట రుణాలను మాఫీ చేస్తామని 2014లో ఇచ్చిన హామీని సీఎం కేసీఆర్ నెరవేరుస్తున్నారు. 2018లో మరోసారి రుణమాఫీ హామీ ఇచ్చారు. 2014లో ఇచ్చిన హామీ మేరకు రూ. 36 వేల వరకు ఉన్న రుణాలను మాఫీ చేశారు. తాజాగా మిగిలిన రుణాల మాఫీకి పచ్చజెండా ఊపారు. రుణమాఫీ పున:ప్రారంభ ప్రక్రియ గురువారం నుంచే ప్రారంభించాలని, మొత్తం రుణాలను 45 రోజుల్లోగా అంటే సెప్టెంబర్ రెండో వారంలోగా పూర్తిచేయాలని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావును సీఎం ఆదేశించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలి ఎన్నికల్లోనే రూ.లక్ష వరకు పంట రుణాల మాఫీని ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం తొలి విడత ప్రభుత్వంలో మొత్తం 35.31 లక్షల మంది రైతులకు సంబంధించిన రూ.16,144 కోట్ల పంట రుణాలను మాఫీ చేశారు. ఈసారి సుమారు 29.61 లక్షల మంది రైతులకు సంబంధించిన రూ.19 వేల కోట్ల రుణాలను ప్రభుత్వం మాఫీ చేయనుంది. తొలి రెండు దఫాల్లో మొత్తం 40.74 లక్షల మంది రైతులకు సంబంధించిన రూ.17,351 కోట్ల పంట రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. తాజా రుణమాఫీని కూడా కలిపితే ఇది సుమారు రూ.36 వేల కోట్లకు చేరనుంది. తాజా రుణమాఫీతో సుమారు 29.61 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. రుణమాఫీ డబ్బులు అందుతుండటంతో లబ్ధిదారులైన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సాయన్న నాకు చాలా ఆత్మీయుడు

పని చేశారని ప్రజలకు సేవలు అందించారని తెలిపారు. ఆయనతో వ్యక్తిగతంగా తనకు చాలా సన్నిహిత సంబంధాలు ఉన్నాయని వివరించారు. అందర్నీ కలుపుకొని వెళ్లడం ఆయన నైజం అన్న కేసీఆర్ ఎలాంటి పరిస్థితులోనైనా హుందాగా నిబ్బరంగా ఉండేవారన్నారు. కంటోన్మెంట్‌ను జీహెచ్ఎంసీలో కలిపేందుకు చాలా శ్రమించారని వివరించారు. వివిధ సందర్భాల్లో కేంద్రానికి వినతుల సమర్పించిన విషాయన్ని సీఎం కేసీఆర్ గుర్తు చేశారు. ఆయన ఇప్పుడు లేకపోయినా ఆయన చిరకాల వాంఛ మాత్రం తీరిందన్నారు కేసీఆర్. ఈ మధ్య కాలంలోనే కేంద్రం కూడా కంటోన్మెంట్‌ను మున్సిపాలిటీల్లో కలుపుతున్నట్టు చెప్పిన విషాయన్ని సభకు తెలియజేశారు. సాయన్న కుటుంబానికి తాము ఎప్పుడూ అండగా ఉంటామని కేసీఆర్ భరోసా ఇచ్చారు సాయన్నకు సంతాప తీర్మానం ప్రవేశ పెట్టిన తర్వాత తెలంగాణ అసెంబ్లీ వాయిదా పడింది. తర్వాత బీఏసీ సమావేశం జరిగింది. అసెంబ్లీ మొదటి రోజు సమావేశం తర్వాత జరిగిన బీఏసీ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వర్షాకాల సమావేశాలను మూడు రోజులు నిర్వహించాలని నిర్ణయించారు. అయితే కీలకాంశాలు చర్చించాల్సి ఉందని కచ్చితంగా 20 రోజుల పాటు నిర్వహించాలని కాంగ్రెస్ పట్టుబట్టింది. అయితే మూడు రోజుల సమావేశాల తర్వాత ఇంకా చర్చించాల్సిన అంశాలు మిగిలి ఉంటే తర్వాత చూద్దామని అధికార పార్టీ బీఆర్ఎస్ స్పష్టం చేసింది.

### అసెంబ్లీ ముట్టడికి కాంగ్రెస్ నేతల యత్నం

కాంగ్రెస్ యూత్ నాయకులు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. బీఆర్ఎస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నించారు. ఈ ప్రయత్నంలో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నేతలను కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు, కాంగ్రెస్ లీడర్లకు మధ్య తోపులాట జరిగింది. ప్రభుత్వానికి, కేసీఆర్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు నినాదాలు చేశారు.

# కాంగ్రెస్ గూటికి జూపలి

కాంగ్రెస్ పార్టీలో చేరగా తాజాగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పట్టున్న నేత, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు హస్తం గూటికి చేరారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు.. మల్లిఖార్జున ఖర్గే సమక్షంలో ఆయన పార్టీలో చేరారు. జూపల్లితో పాటు మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి తనయుడు కూచుకుల్ల రాజేష్ రెడ్డి తదితరులు కాంగ్రెస్‌లో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మానిక్ రావు థాక్రే తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం జూపల్లి మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రభుత్వంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఉన్నటువంటి దుర్మార్గమైన ప్రభుత్వాన్ని తానేక్కడా చూడలేదని మండిపడ్డారు. ఒక ఫాసిస్ట్‌గా కేసీఆర్ రాష్ట్రాన్ని ఏలుతున్నాడని ఫైరయ్యాడు. కేసీఆర్ సర్కార్‌లో ఏ వర్గానికి కూడా న్యాయం జరుగలేదన్నారు. ప్రజల్ని మభ్యపెట్టి నియంతలా పాలిస్తున్నాడని.. అన్ని వర్గాలను ఎన్నికలకు వాడుకుంటున్నాడని తెలిపారు. దళితులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేకపోయాడని మండిపడ్డారు. మళ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో రైతులను మభ్య పెట్టేందుకు రుణమాఫీ, ఆర్టీసీ కార్మికులను లొంగదీసుకునేందుకు ప్రభుత్వంలో విలీనం అంటూ కొత్త నాటకాలకు తెరలేపాడని ఆక్షేపించారు. రాష్ట్రంలో ఈ ఎనిమిదేళ్లలో జరిగిన అవినీతి గతంలో ఎన్నడూ జరుగలేదని తెలంగాణలో కుటుంబ పాలన అంతమే తన లక్ష్యమన్నారు.

# కళ్ళుండి గోదావరి ప్రజల సమస్యలు చూడలేని గుడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వం

**- పొదెం.మధు చంద్ర**



భద్రాచలం (ప్రశ్న న్యూస్ ) భద్రాచలం పట్టణంలో ఏఎంసి కాలనీ గోదావరి ముంపుకు గురైనటువంటి ప్రాంతాలను, పునరావస్తు కేంద్రాలను పరిశీలించి ప్రజల యొక్క సమస్యలు తె లు సు కు న్న పొదెంమధుచంద్ర కాంగ్రెస్ యువ నేతలు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తరుణ్ మిత్ర జిల్లా యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్ భద్రాచలం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతిరియాల సుధీర్ యూత్ నాయకులు మణికంఠ భద్రాచల యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మనీ ఉబ్బా వేణు ఏఎంసి కాలనీ లీడర్స్ ప్రసాద్ పులి ,కుంట నాగరాజు.కనుకు శ్రీనివాస్ కాకటి సాగర్ కొర్రాజుల నాగేంద్ర బాబు సంపత్ హరి బాబు పూర్ణ యువరాజు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖ నుంచి రంగంలోకి పవన్

కార్యాలయంలో విశాఖ నేతలతో జనసేన పొలిటికల్ అఫైర్స్ కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మూడో విడత వారాహి యాత్ర ఏర్పాట్లపై చర్చించారు. ఉభయ గోదావరి జిల్లాల్లో కంటే మరింత విజయవంతంగా జరిగేలా వీర మహిళలు, జనసైనికులు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటినుంచే యాత్రకు ఏర్పాట్లు చేయాలని నేతలకు సూచించారు.వారాహి యాత్రలో భాగంగా పవన్ ర్యాలీలు నిర్వహించడంతో పాటు బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జగన్ ప్రభుత్వంతో పాటు మంత్రులు, వైసీపీ ఎమ్మెల్యేలు టార్గెట్‌గా చేస్తున్న వ్యాఖ్యలు ఏపీ రాజకీయాల్లో సెన్సేషన్ సృష్టిస్తున్నాయి. ఇటీవల వారాహి యాత్రలో వాలంటీర్లు, మహిళల మిస్సింగ్‌పై చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపాయి. అలాగే అంతకుముందు కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అవినీతికి సంబంధించిన వ్యాఖ్యలు ప్రకంపనలు రేపాయి. దీంతో పాటు పొత్తులపై కూడా పవన్ పరోక్షంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ వైసీపీ ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తున్నారు. మూడో విడత వారాహి యాత్రలో పవన్ ఎవరిని టార్గెట్ చేస్తారనేది ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. విశాఖను పరిపాలన రాజధానిగా మార్చుతామని, త్వరలోనే అక్కడికి తాను మకాం మార్చుతానంటూ జగన్ పలుమార్లు తెలిపారు. అలాగే విశాఖలో వైసీపీ నేతలు భూకబ్జాలకు పాల్పడ్డారని, రిషికొండను మొత్తం తవ్వేశారనే ఆరోపణలు ప్రతిపక్షాల నుంచి వినిపిస్తున్నాయి. దీంతో విశాఖ రాజధాని అంశం గురించి పవన్ మాట్లాడే అవకాశముంది. ఇక పవన్‌పై మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఎప్పుడూ ఏవోక విమర్శలు చేస్తూ ఉంటారు. దీంతో విశాఖ నుంచి జరిపే వారాహి యాత్రో అమర్‌నాథ్‌ను పవన్ టార్గెట్ చేసే అవకాశముందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. పవన్ మూడో విడత వారాహి యాత్రతో ఏపీ పాలిటిక్స్ మరింత హీటెక్కె అవకాశముంది.

# కోకాపేటలో ఎకరం రూ.100 కోట్లు

స్థాయిలో ధర పలకడం సంచలనంగా మారింది. నియో పోలిస్‌లో తెలంగాణ ప్రభుత్వం ఎకరం భూమి ధర రూ.35 కోట్లుగా బిడ్డింగ్ ప్రారంభ ధరను తొలుత నిర్ణయించింది. ఈ వేలంలో దిగ్గజ రియల్ ఎస్టేట్ సంస్థలు పోటీ పడగా, ఉదయం నుంచి వివిధ ప్లాట్లు భారీ మొత్తానికి అమ్ముడుపోయాయి. సాయంత్రానికి ఈ వేలంలో అత్యధికంగా ఎకరం భూమి రేటు రూ.100.75 కోట్లతో పాడుకొని మరీ ఓ సంస్థ దక్కించుకుంది. అతి తక్కువ ధరే రూ.51.75 కోట్లు పలకడం విశేషం.

### ప్రభుత్వ ధర రూ.35 కోట్లే

కోకాపేటలోని నియోపోలిస్ ఫేజ్ - 2 హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో కోకాపేట భూముల వేలాన్ని నిర్వహించారు. 45.33 ఎకరాల్లోని ఏడు ప్లాట్లను హెచ్ఎండీ వేలం వేసింది. ప్లాటు కనీస విస్తీర్ణం 3.9 ఎకరాల నుంచి 9.1 ఎకరాలుగా ఉంది. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎంఎస్‌టీసీ ఈ వేలం కార్యక్రమం నిర్వహించింది. దీంట్లో ఆన్‌లైన్‌లో కూడా పాల్గొనే అవకాశాన్ని కల్పించారు. ప్రభుత్వ ధర ఒక ఎకరానికి రూ.35 కోట్లుగా నిర్ణయించారు. ఇలా నియో పోలిస్ ఫేజ్ - 2లోని 6, 7, 8, 9 ప్లాట్ల వేలం ద్వారా హెచ్ఎండీఏకు రూ.1,532.50 కోట్ల మేర ఊహించని ఆదాయం ఖజానాకు చేరబోతోంది. గురువారం (ఆగస్టు 3) ఉదయమే 26.86 ఎకరాలకు వేలం పూర్తికాగా, దిగ్గజ రియల్ ఎస్టేట్ సంస్థలు పోటీలు పడి మరీ కొనుక్కున్నాయి. మైహోం, షాపూర్‌జీ పల్లోంజీ, ఎన్‌సీసీ, రాజపుష్ప లాంటి పేరొందిన రియల్ ఎస్టేట్ సంస్థలు వేలంలో పాల్గొన్నాయి.

### 100 కోట్లు దాటిన పదో నెంబరు ప్లాటు

సాయంత్రం నుంచి 10, 11, 14 నెంబరు ప్లాట్ల వేలం జరిగింది. ఈ మూడు ప్లాట్ల విస్తీర్ణం 18.47 ఎకరాలు. వీటిలో 10వ నెంబరు ప్లాటు చారిత్రాత్మక ధర పలికి.. ఎకరం రూ.100.75 కోట్ల ధర పలికింది. 3.6 ఎకరాల్లో ఈ పదో నెంబరు ప్లాటు ఉంది. ఈ ఒక్క పదో నెంబరు ప్లాటు వల్లనే రూ.360 కోట్లకు పైగా ఆదాయం సమకూరింది. హైదరాబాద్ చరిత్రలో ఇదే అత్యధిక ధర అని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

### హెచ్ఎండీఏ పెట్టిన ఖర్చు రూ.300 కోట్లు

కోకాపేటలో అభివృద్ధి చేసిన లే అవుట్ కోసం హెచ్ఎండీఏ సుమారు రూ. 300 కోట్ల రూపాయలను వెచ్చించి అంతర్జాతీయ ప్రమాణాలతో రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, ఇతర మౌలిక వసతులను కల్పిస్తున్నది. సుమారు 41 ఎకరాలను రకరకాల వసతుల కోసమే కేటాయించారు. లేఅవుట్‌లోని రోడ్లన్నీ 45 మీటర్ల వెడల్పుతో 8 లేన్ల రహదారి, 36 మీటర్ల వెడల్పుతో 6 లేన్ల రహదారుల నిర్మాణాన్ని చేపట్టారు.ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధిచేసిన కోకాపేట నియోపోలిస్ లేఅవుట్‌లో ప్లాట్లు కొంత కాలంగా వేలం వస్తున్నారు. 2021లో మొదటి ఆన్‌లైన్ వేలం నిర్వహించారు. మొత్తం దాదాపు 50 ఎకరాల విస్తీర్ణం కలిగిన 8 ప్లాట్లను వేలం వేశారు. అప్పట్లో ఎకరం కనీస ధర రూ.25 కోట్లు నిర్ణయించగా, బిడ్డర్లు పోటీ పడి మరీ స్థలాలను దక్కించుకున్నారు. ఇందులో ఎకరానికి కనిష్ఠంగా రూ.31.2 కోట్లు పలకగా, గరిష్ఠ ధర రూ.60.2 కోట్లు పలికింది. మొత్తం వేలం ప్రక్రియలో సరాసరిగా ఎకరం రూ.40.05 కోట్లు పలికింది. 2/పీ వెస్ట్ పార్ట్ గల ప్లాట్‌ను రాజపుష్ప ప్రాపర్టీస్ సంస్థ ఎకరానికి రూ.60.20 కోట్ల చొప్పున 1.65 ఎకరాలను రూ.99.33 కోట్లకు సొంతం చేసుకుంది. మొత్తంగా కోకాపేట భూముల వేలం ద్వారా హెచ్ఎండీఏకు అప్పుడు రూ.2 వేల కోట్ల ఆదాయం సమకూరింది.

# దోస్తులు.. దోస్తులే

సమావేశాలు ప్రారంభమయ్యే ముందు బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సీటు దగ్గరికి వెళ్లి మరీ మంత్రి కేటీఆర్ ఆప్యాయంగా పలకరించారు. అంతేకాదు ఆత్మీయంగా ఆలింగనం కూడా చేసుకున్నారు. అనంతరం ఇద్దరు నేతలు పలు అంశాలపై సుమారు 10 నిమిషాలు మాట్లాడుకున్నారు కూడా. అయితే.. గతంలో నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లోనూ ఈటలను మంత్రి కేటీఆర్ ఆప్యాయంగా పలకరించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి బీజేపీలోకి వెళ్లి హుజూరాబాద్ ఉపఎన్నికలో గెలిచిన తర్వాత ఇవి రెండో అసెంబ్లీ సమావేశాలు కాగా రెండు పర్యాయాలు ఈటలను కేటీఆర్ ఆప్యాయంగా పలకరించటం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఇక ఈ ఏడాది ఫిబ్రవరిలో బడ్జెట్ సమావేశాలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఆ సమయంలోనూ మంత్రి కేటీఆర్ బీజేపీ తరపున తొలిసారి అసెంబ్లీకి వచ్చిన ఈటల రాజేందర్ దగ్గరు వెళ్లి మాట్లాడించారు. కేవలం ఈటలనే కాకుండా అదే పార్టీకి చెందిన ఎమ్మెల్యే రఘునందన్ రావుతో పాటు బీజేపీ నుంచి సస్పెండ్ అయిన రాజాసింగ్‌తో కూడా కలుపుగోలుగా మాట్లాడటం అప్పుడు ఆసక్తికరంగా మారింది.అయితే ఇటీవలే ఈటల రాజేందర్‌కు ప్రాణహాని ఉందని స్వయాన ఆయన భార్య జమున సంచలన కామెంట్లు చేయటం దానికి స్పందించిన మంత్రి కేటీఆర్ ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం తరపున భద్రత కల్పిస్తామని హామీ ఇవ్వటం ఇచ్చిన మాట ప్రకారం పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి వై-ప్లస్ కేటగిరి భద్రత కల్పించారు కూడా. అయితే బీజేపీలో చేరకముందు ఇద్దరూ కలిసి ఒకే పార్టీలో ఉండటమే కాకుండా మంత్రి వర్గంలోనూ కలిసి పనిచేయటంతో వాళ్ల మధ్య సాన్నిహిత్యం బలపడింది. కాగా పార్టీ మారినా, మీడియా ముందు కేసీఆర్‌ను ఎన్ని విమర్శలు చేసినా ఇద్దరి మధ్య ఉన్న బంధం మాత్రం అలాగే ఉందంటూ బీఆర్ఎస్ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. అందుకు నిదర్శనమే రెండు సమావేశాల్లో ఈ ఆప్యాయ పలకరింపులు, ఆత్మీయ ఆలింగనాలు అంటూ సోషల్ మీడియాల్లో కామెంట్లు చేస్తున్నారు. దోస్తులు ఎప్పటికైనా దోస్తులే వాళ్లు ఏ పార్టీలో ఉన్నా సిద్ధాంతాలు వేరు కావచ్చు కానీ వ్యక్తులుగా మాత్రం దోస్తులుగానే ఉంటారంటూ కామెంట్లు చేస్తున్నారు.

# ఇళ్లలోకి నీళ్లు రాకుండా చూడాలి: కార్పొరేటర్ శ్రవణ్





మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) ఓల్డ్ నేరెడ్‌మేట్ లోని పలు చోట్ల మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రావణ్ పర్యటించినారు.ముఖ్యంగా వర్షం వచ్చినప్పుడు బస్తీలలో నీ ఇళ్లలోకి నీళ్లు రాకుండా ప్రణాళిక ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. అదే విధంగా ఓల్డ్ నేటిడ్మేట్ లోని సెయింట్ థామస్ రోడ్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని పునర్ నిర్మించుటకు కావలసిన ప్రతిపాదనలను ఏర్పాటు చేయాలని, రిపేర్ లో ఉన్న వీధి దీపాలను వెంటనే సరి చేయాలని అధికారులను ఆదేశించారు.

# మళ్లీ ట్రేండింగ్‌లోకి మల్లారెడ్డి

**- మంత్రి మల్లారెడ్డి మరోసారి ఆసక్తకర వ్యాఖ్యలు**

**- కాంగ్రెస్ అభ్యర్థిని కూడా తానే నిర్ణయిస్తానంటూ వ్యాఖ్య - త్వరలోనే మీడియా సంస్థ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటన**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మంత్రి మల్లారెడ్డి మళ్లీ ఫామ్‌లోకి వచ్చారు. గతంలో అసెంబ్లీ సమావేశాల్లో ఒక్క డైలాగులో ట్రెండింగ్ అయిన మంత్రి మల్లారెడ్డి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన వేళ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసి వార్తల్లోకి వచ్చారు. తెలంగాణ వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో సమావేశాలనంతరం అసెంబ్లీ లాబీలో మంత్రి మల్లారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ క్రమంలో మల్లారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరుండాలో కూడా తానే నిర్ణయిస్తానని వ్యాఖ్యానించారు. గత ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీలో కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి తానే టికెట్ ఇప్పించినట్లు చెప్పుకొచ్చారు. అయితే కాంగ్రెస్ పెద్దల్లో తనకు మిత్రులు ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. అయితే ఇప్పటికే మేడ్చల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానంటూ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న పలు కార్యక్రమాల్లో చెప్పుకొస్తున్నారు. అయితే ఆయన ఇటీవలే కాంగ్రెస్ పెద్దలకు కలవగా ఆయన హస్తం పార్టీలో చేరబోతున్నారన్న వార్తలు ఊపందుకున్నాయి. మేడ్చల్ సీటుపై అధిష్ఠానం ఓ క్లారిటీ ఇస్తే.. వెంటనే కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారన్న ప్రచారం జరుగుతోంది. దీంతో మల్లారెడ్డి ఈ వ్యాఖ్యలు చేసినట్టు తెలుస్తోంది.ఇదిలా ఉంటే మంత్రివర్గ విస్తరణ ఉంటే తన పదవి ఊడిపోతుందని కొందరు ప్రచారం చేస్తున్నారని మంత్రి మల్లారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది తనపై కక్షపూరితంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. త్వరలోనే న్యూస్ ఛానెల్ పెడ్తానని మల్లారెడ్డి చెప్పుకొచ్చారు. తెలంగాణ యాసకు ప్రాధాన్యమిస్తూ ఏడాదికి నాలుగు సినిమాలు కూడా తీస్తానని చెప్పుకొచ్చారు. అయితే.. ఇప్పటికే పలు సినిమా ఫంక్షన్లకు కూడా గెస్ట్‌గా మంత్రి మల్లారెడ్డి వెళ్లారు. ఆ ఫంక్షన్లలో కూడా మల్లారెడ్డి ఇచ్చిన స్పీచ్ తెగ వైరల్ అయ్యింది. ఆ సందర్భంలో కూడా తెలంగాణ యాస మీద తాను కూడా సినిమాలు తీస్తానని చెప్పుకొచ్చిన విషయం తెలిసిందే. మళ్లీ ఇప్పుడు అసెంబ్లీ దగ్గర ఈ మాటలు ప్రస్తావించటంతో తెగ వైరల్ అవుతున్నాయి.



# దుర్మార్గులు రాష్ట్రానికి ద్రోహం చేశారు

**- వైసీపీని బంగాళాఖాతంలో పారేయండి**

**అనంతపురం (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌పై దుర్మార్గులు శీతకన్ను వేశారని, తెలుగు జాతికి తీరని అన్యాయం చేశారని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యతను తెలుగు జాతి తరపున తాను తీసుకుంటున్నానని ప్రకటించారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరిలో భాగంగా అనంతపురం జిల్లా కదిరి టౌన్ లో చంద్రబాబు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ పాలనపైనే కాకుండా, పోలవరం ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం తీరును ప్రశ్నించారు.

### ఐటీ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హెూం

ఐటీ ఉద్యోగులకు చక్కని పని వాతావరణ కల్పిస్తానని చంద్రబాబు అన్నారు. "కరోనా సమయంలో అందరూ వర్క్ ఫ్రం హెూంకి అలవాటు పడ్డారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అందరికీ వర్క్ ఫ్రం హెూం చేసుకొనేలా ప్రపంచంలోని ఐటీ కంపెనీలను ఏపీకి తీసుకొని వస్తా. ఇంట్లో పని చేసుకుంటే బోర్ కొడుతుంది కాబట్టి, ప్రధాన మండల కేంద్రాల్లోనే వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేసి నెలలో పది రోజులు అక్కడి నుంచి పని చేసుకొనేలా విధానం తెస్తాం. అక్కడ స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహించి యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తాం"

### షర్మిల విషయంలోనూ చంద్రబాబు వ్యాఖ్యలు

సీఎం జగన్ విశ్వసనీయత ఏంటో ఆయన చెల్లెలు వైఎస్ షర్మిలను అడగాలని చంద్రబాబు ఎద్దేవా చేశారు. సొంత చెల్లికి ఆస్తులు ఇవ్వకుండా జగన్ తరిమేశాడని ఆరోపించారు. పురుషులు, మహిళలకు వారసత్వంగా సమాన హక్కు వచ్చేలా ఆనాడు ఎన్టీఆర్ చట్టం తెచ్చారని గుర్తు చేశారు. సొంత ఆడబిడ్డకు అన్యాయం చేసి పంపేశాడని, జగన్ జైలులో ఉన్నప్పుడు కూడా ఆయన పాదయాత్రను షర్మిల కొనసాగించి జగన్‌కు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆమెను పట్టించుకోకుండా వెళ్లగొట్టారని అన్నారు. ఇది వెన్నుపోటు కాదా అని ప్రశ్నించారు. జగనన్న వదిలిన బాణం దారితప్పి ఎక్కడికో వెళ్లిపోయిందని ఎద్దేవా చేశారు. ఎంపీ టికెట్ ఇస్తానని షర్మిలతో పాదయాత్ర చేయించి, రాజశేఖర్‌రెడ్డి ఆస్తిలో సమాన వాటా కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు." దుర్మార్గులు వచ్చి పోలవరంపై శీతకన్ను వేశారు. డయాఫ్రం వాల్, కాపర్ డ్యాం పోయాయి. చివరికి ప్రాజెక్టు ఏమవుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఈ దుర్మార్గులు చేసిన పాపం రాష్ట్ర ద్రోహం. తెలుగు జాతికి తీరని అన్యాయం. నేను హామీ ఇస్తున్నా. పోలవరాన్ని పూర్తి చేసే బాధ్యత తెలుగు జాతి తరపున నేను తీసుకుంటా. పోలవరం పూర్తి చేసి గోదావరి నీళ్లు రాయలసీమకు తీసుకురావాలి. ""వైఎస్‌ఆర్ సీపీ శ్రేణులు, కార్యకర్తలు దాడులకు ప్రయత్నిస్తే మీరూ ఎదురు తిరగండి. కర్రలతో దాడికి వస్తే.. కర్రలతోనే బడిత పూజ చేయండి. ధర్మాన్ని కాపాడడానికి మనం చేసేది కూడా ధర్మయుద్ధమే. ఇందుకు ప్రతి ఇంటి నుంచి ఒకరు ధైర్యంగా ముందుకు రావాలి. వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి" అని అన్నారు. నిన్న పులివెందులలో వివేకానంద రెడ్డిని చంపింది ఎవరంటే జగన్ కుటుంబమేనని పులివెందుల ముక్తకంఠంతో నినదించారని అన్నారు. వివేకా హత్యపై సునీత అడిగే ప్రశ్నలకు ఎందుకు సమాధానం చెప్పలేకపోతున్నారని మండిపడ్డారు.



# ఏపీ ఇసుక తవ్వకాలపై ఎన్‌జీటీ ఫైర్

**- ఆపేయాలని జగన్ సర్కార్‌కు ఆదేశాలు**



న్యూఢిల్లీ / అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీరుపై నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు వెంటనే నిలిపివేయాలని ఎన్‌జీటీ తీర్పు వెలువరించింది. పెదకూరపాడు ఎమ్మెల్యే శంకరరావు ఆధ్వర్యంలో ఇసుక దందా నడుస్తోందని ఆయన అనుచరుడు నాగేంద్రకుమార్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం.. రాష్ట్రంలోని 110 ఇసుక రీచ్‌లలో వెంటనే తవ్వకాలు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇసుక తవ్వకాలపై సుప్రీంకోర్టు ఆదేశాలను తీర్పులో పేర్కొన్న ఎన్జీటీ గత ఉత్తర్వులు అరణియార్ నదిలోని 18 రీచ్‌లకే పరిమితం కాదని స్పష్టం చేసింది. రాష్ట్ర పర్యావరణ అంచనా కమిటీ ఉత్తర్వులను అమలు చేయాలన్నఎన్జీటీ సూచించింది. పర్యావరణ అనుమతులు తీసుకునే వరకు తవ్వకాలు చేపట్టరాదని ఆదేశించింది. గతంలో తాము జారీ చేసిన ఆదేశాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఎన్జీటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ట్రిబ్యునల్ తీర్పునకు ఏపీ ప్రభుత్వం వక్రభాష్యం చెప్పిందని మండిపడింది. రాష్ట్ర పర్యావరణ అంచనా కమిటీ ఆదేశాల తర్వాత ఇసుక తవ్వకాలపై నివేదించాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇసుక తవ్వకాలపై జేపీ వెంచర్స్ కూడా నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.

### ఎవరీ నాగేంద్ర కుమార్.?

పల్నాడు జిల్లా ధరణి కోటకు చెందిన వైసీపీ నాయకుడు దండా నాగేంద్ర కుమార్ పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అనుచరుల్లో ఒకరు. రాష్ట్రంలో ఇసుక తవ్వకాలపై గతంలో జాతీయ గ్రీన్ ట్రైబ్యునల్‌లో పిటిషన్ వేశారు. దీనిని పరిశీలించిన ఎన్‌జీటీ.. ఇసుక తవ్వకాలు ఆపాలని, జరిమానాలు విధించాలని ఆదేశించింది. ఐతే ఎమ్మెల్యే శంకర్రావు ఆదేశాలతోనే తాను ఎన్‌జీటీని ఆశ్రయించానని నాగేంద్ర కుమార్ వివరించారు. గతంలో జేపీ వెంచర్స్ సంస్థ ఇసుక తవ్వకాలను అడ్డుకున్న ఎమ్మెల్యే ఇప్పుడు తానే తవ్వకాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా జేపీ వెంచర్స్ ప్రతినిధుల్ని ఎమ్మెల్యే బెదిరించిన వీడియోలను ఆయన బయటపెట్టారు.

### నన్ను లేకుండా చేస్తామని బెదిరిస్తున్నారు

ఎమ్మెల్యే ఆ రోజు తనను భయపెట్టి కేసు పెట్టించారని.. తరువాత ఆయన పెంపుడు కొడుకు నంబూరి కల్యాణ చక్రవర్తి తనపై దాడులు చేస్తానని, భౌతికంగా లేకుండా చేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నారని నాగేంద్ర కుమార్ అప్పట్లో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ కేసును వాపస్ తీసుకుంటున్నట్లు మీడియా సమావేశం పెట్టాలని ఒత్తిడి తీసుకొచ్చారని కానీ తాను వాటికి తలవంచనన్నారు. న్యాయం కోసం పోరాటం చేస్తానని, ఈ క్రమంలో తన ప్రాణాలు పోయినా భయపడనని అన్నారు.

### ఆధునిక యంత్రాలతో ఇసుక తవ్వకాలు

కేంద్ర ప్రభుత్వం ప్రకారం 25 హెక్టార్ల లోపు ఉన్న వాటికి మాన్యువల్గా ఇసుక తీయాలని, భారీ పరికరాలు వాడకూడదన్నారు. కానీ రాష్ట్రంలో 5 హెక్టార్ల లోపు హెవీ మెకానైజైడ్‌తో తవ్వుతున్నారని నాగేంద్ర కుమార్ ఆరోపించారు. నాగేంద్రకుమార్ వ్యాఖ్యలను ఎమ్మెల్యే శంకరరావు అనుచరులు ఖండించారు. నాగేంద్రే ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని ఆరోపించారు. నాగేంద్రకు చెందిన ఇసుక లారీలను.. ప్రజలు అడ్డుకున్నారంటూ కొన్ని ఫొటోలను మీడియాకు విడుదల చేశారు.

# సెక్స్ ఎడ్యుకేషన్..ఫైనల్ సీజన్

ఆన్‌లైన్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్స్‌లో వన్ ఆఫ్ ది లీడింగ్ పొజిషన్‌లో ఉంది నెట్‌ఫ్లిక్స్ డిఫరెంట్ ఓరియెంటెడ్ కంటెంట్‌తో ఎల్లప్పుడూ ప్రేక్షకులకు అలరిస్తూ వస్తుంది. అయితే నెట్‌ఫ్లిక్స్ సిరీస్‌లలో బాగా పాపులర్ అయిన కామెడీ-డ్రామా సిరీస్ 'సెక్స్ ఎడ్యుకేషన్. టీనేజ్‌లో జరిగే అనుభవాలు, రిలేషన్‌షిప్స్, కాలేజ్ లైఫ్ నేపథ్యంలో వచ్చిన ఈ సిరీస్ ప్రేక్షకులకు బాగానే చేరువైంది. తాజాగా ఈ సిరీస్‌కు సంబంధించి ఫైనల్ సీజన్ రెడీ అవుతుంది. 2019లో నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అయిన సెక్స్ ఎడ్యుకేషన్ మొదటి సీజన్ ఎంత పెద్ద హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దీనికి కొనసాగింపుగా వచ్చిన సీజన్ 2, సీజన్ 3లు కూడా ప్రేక్షకులను అలరించాయి. తాజాగా సీజన్ 4కు సంబంధించిన అప్‌డేట్‌ను మేకర్స్ అందించారు. దీనికి సంబంధించి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ విషయాన్ని తెలుపుతూ.. 'కొత్త ప్రదేశాలు, కొత్త సమస్యలు. సెక్స్ ఎడ్యుకేషన్ 4వ సీజన్ ఫస్ట్ లుక్ అంటూ' సోషల్ మీడియాలో నెట్‌ఫ్లిక్స్ రాసుకోచ్చింది

# అతనితో నా పెళ్లయిపోయింది

## నటి రష్మిక సంచలన కామెంట్స్

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా విజయ్ దేవరకొండతో డేటింగ్‌లో ఉందని చాలాకాలంగా వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే! దీనిపై ఎన్నో సందర్భాల్లో వీరిద్దరూ స్పందించినా ఆ గాసిప్‌లు మాత్రం ఆగలేదు. 'గీత గోవిందం' చిత్రం నుంచి ఈ జంటకు పెరిగిన క్రేజ్ అలాంటివి. తాజాగా రష్మిక మనసులో ఉన్న వ్యక్తి గురించి చెప్పింది. దాంతో మరోసారి అందరూ విజయ్ అనే అనుకున్నారు. ఇటీవల ఓ ప్రమోషన్‌కి వెళ్లిన రష్మికను హోస్ట్ తనకు ఇష్టమైన వ్యక్తి, పెళ్లి గురించి ప్రస్తావించగా 'నరుటోతో నా పెళ్ళైపోయింది. నా మనసులో అతడే ఉన్నాడు' అని రష్మిక సమాధానం ఇచ్చింది. 'నరుటో'అనేది ఫేమస్ అయిన ఎనిమీ సిరీస్‌లో ఓ పాత్ర పేరు. ఈ సిరీస్‌కు అందులోని పాత్రలకు ప్రత్యేకమైన అభిమానగణం ఉంటుంది. అందులో రష్మిక కూడా ఒకరు. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ప్రస్తుతం తెలుగులో 'పుష్ప 2 సినిమాతో బిజీగా ఉంది రష్మిక. దీనితోపాటు సందీప్ రెడ్డి వంగా 'యానిమల్' తోపాటు 'రెయిన్ బో' అనే హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమా కూడా చేస్తోంది.



# సంక్రాంతి బరిలో ఆ ఇద్దరి సినిమాలు

## గుంటూరు కారం వర్సెస్ ఉస్తాద్ భగత్ సింగ్



'గుంటూరు కారం' వర్సెస్ 'ఉస్తాద్ భగత సింగ్' గురించి సోషల్ మీడియా అంతా దీని గురించే చర్చలు. సూపర్ స్టార్ మహేశ్ బాబు - పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఒకేసారి వచ్చే ఏడాది సంక్రాంతి బాక్సాఫీస్ బరిలోకి దిగబోతున్నారని చెబుతున్నారు. దీంతో ఈ ఇద్దరిలో ఎవరు విన్నర్ గా నిలుస్తారో అన్న ఆసక్తి ఇప్పటి నుంచే సినీ ప్రియుల్లో విపరీతంగా నెలకొంది. వాస్తవానికి సంక్రాంతికి మహేశ్ 'గుంటూరు కారం' మాత్రమే వస్తుందని అంతా అనుకున్నారు. ఎందుకంటే కొద్ది రోజుల క్రితం పవన్ పొలిటికల్ బిజీ షెడ్యూల్ కారణంగా 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రీకరణ ఆగిపోయింది. చిత్రాన్ని ఎన్నికల తర్వాతకు పోస్ట్ పోన్ చేశారు. కానీ ఇప్పుడది యూటర్న్ తీసుకుందని తెలిసింది. దర్శకుడు హరీశ్ శంకర్ - పవన్ కల్యాణ్ తో చర్చలు జరిపి సినిమాను ఎలాగైనా ఈ ఏడాది పూర్తి చేసి సంక్రాంతికి రిలీజ్ చేసేలా ప్లాన్ చేశారని తెలిసింది. దీంతో అభిమానుల మదిలో ఉత్సాహంతో పలు ప్రశ్నలు మెదులుతున్నాయి. అదేంటంటే.. 'ఉస్తాద్'ను సంక్రాంతికి రిలీజ్ చేయాలంటే.. షూటింగ్ ను ఐదు నెలల్లోనే పూర్తి చేయాల్సి వస్తుంది. అసలు ఇది సాధ్యమవుతుందా? అన్నది అభిమానుల మదిలో మెదలుతున్న మొదటి ప్రశ్న. ఒకవేళ ఇదే కనుక నిజమైతే.. ఉస్తాద్ భగత్ సింగ్.. మహేశ్ 'గుంటూరు కారం'కు గట్టి పోటీనిస్తుంది. దీంతో ఇప్పుడు 'మహేశ్ వర్సెస్ పవన్'తో పాటు 'త్రివిక్రమ్ వర్సెస్ పవన్' అంటూ మాట్లాడుకోవడం ప్రారంభించారు. నిజానికి పవన్ - త్రివిక్రమ్ కు మధ్య మంచి అనుబంధం ఉంది. ఇద్దరు మంచి మిత్రులు. ఇప్పటికే మాటల మాంత్రికుడు.. పవన్ నటించిన చాలా సినిమాలకు పని చేశారు. ఎప్పుడూ ఆయనతోనే ఉంటూ ఆయనకు సంబంధించిన ప్రతీ విషయాన్ని వెనక నుంచి నడిపిస్తారనే టాక్ కూడా బలంగా ఉంది.

మరి అలాంటి త్రివిక్రమ్ సినిమాకే.. పవన్ పోటీ వస్తారా? అనేది ఫ్యాన్స్ మదిలో మెదులుతున్న రెండో ప్రశ్న. ప్రస్తుతం ఇదే విషయం ఇండస్ట్రీలో ఆసక్తికరంగా మారింది. ఇకపోతే సంక్రాంతి బరిలో 'గుంటూరు కారం'తో పాటు రవితేజ 'ఈగల్', ప్రశాంత్ వర్మ 'హనుమాన్' ఉన్నారు. ఎంత కాదనుకున్నా సినీ ప్రియుల మొదటి ప్రాధాన్యత 'గుంటూరు కారం'కే ఉండొచ్చు. ఫలితంగా మంచి వసూళ్లు వస్తాయి. ఒకవేళ సినిమా కాస్త తేడా కొట్టినా పెట్టుబడి పైసలైనా వచ్చే అవకాశం ఉంటుంది. కానీ 'ఉస్తాద్' ఎంట్రీ అయితే గుంటూరు కారం గ్రాఫ్ లెక్కల్లో మార్పులు వస్తాయి. కాబట్టి ప్రస్తుతం త్రివిక్రమ్ ను దృష్టిలో పెట్టుకుని పవన్ 'ఉస్తాద్'తో వస్తారా లేదా అనేది చూడాలి.

# పర్యావరణాన్ని భ్రష్టు పట్టిస్తున్న పాలకులు

- బీఆర్ఎస్ నేతలకు నిబంధనలు వర్తించవా
- మంత్రి కేటీఆర్ ఫ్లెక్సీలు వద్దన్నా నాయకులు వినరా
- ఫ్లెక్సీలు పెట్టకుంటే వీళ్ళు నాయకులే కాదా
- మున్సిపల్ అధికారులు చాలన్లు వెయ్యరా
- బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ డ్యూటీ మర్చిపోయారా.?





బోడుప్పల్ (ప్రశ్న న్యూస్) రాజకీయ నాయకులకు ప్రజాప్రతినిధులకు ప్రజల సంక్షేమంపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదు అసలు వీళ్ళు నాయకులేనా ప్రజలకు హాని చేసే వాటిని వెంటనే నిషేధించాలి అన్న కనీస అవగాహన లేకుండా ప్రజాప్రతినిధులుగా చెప్పుకోవడం సిగ్గుచేటు కాదా. ఫ్లెక్సీలు వాడకండి వాటి వల్ల పర్యావరణం చాలా దెబ్బతింటుంది అని సాక్షాత్ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఎన్నో సందర్భాలలో చెప్పిన అదే పార్టీ నాయకులు మాత్రం ఏ మాత్రం లెక్క చేయడం లేదు ఫ్లెక్సీలు లేకుండా వీళ్ళు ఏ కార్యక్రమం చేయడం లేదు. ఫ్లెక్సీలు వెయ్యకుంటే వీళ్ళని ఎవరూ గుర్తుపట్టరా నాయకుడు అంటే సేవ చేయాలా ఫ్లెక్సీలు వేసుకోవాలా ఏమో ఈ మధ్య నాయకులు డబ్బులు ఎక్కువ ఫ్లెక్సీలు వేసుకుంటున్నారు ఇదే డబ్బులతో ఎంతో మంది పేదవారికి సహాయం చేయవచ్చు అన్న చిన్నపాటి ఆలోచన లేకుండా వ్యవహరిస్తున్నారు వీళ్ళని చూసి బాధపడాలో సిగ్గుపడాలి అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు ప్రజలు.ప్రజా ప్రతినిధి అయితే ఇష్ట రాజ్యాంగ ఫ్లెక్సీలు పెట్టుకోవచ్చా.? ప్రభుత్వ నియమ నిబంధనలు వీరికి వర్తించవా.? మంత్రి కేటీఆర్ ఫ్లెక్సీలు వద్దన్నా ప్రజాప్రతినిధులు పెట్టుకుంటున్నారే వీరికి మున్సిపల్ అధికారులు చాలన్లు వేయరా.? సామాన్య కార్యకర్త లు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే వెంటనే తొలగించే మున్సిపల్ అధికారులు ప్రజా ప్రతినిధుల ఫ్లెక్సీలు ఎందుకు తొలగించరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇక మున్సిపల్ అధికారులు తమ బాధ్యతను విధులను పక్కనపెట్టి దాసోహం చేయడమే బాధ్యతగా మారిందని బోడుప్పల్ మున్సిపల్ పరిధిలో ఫ్లెక్సీలు ఇస్తా రాజ్యాంగ ఎక్కడపడితే అక్కడ అవగాహన లేని నాయకులు వేసుకున్నారు వాటిని తొలగించి చలాన్లు వేయవలసిన మున్సిపల్ అధికారులు వాళ్లకు సలాం కొట్టి గులాం గిరి చేస్తున్నారు. ఉప్పల్ మున్సిపల్ కమిషనర్ సైతం పట్టించుకోకపోవడం విడ్డూరంగా మారింది కమిషనర్ ఎలాగో సమస్యలు పట్టించుకోవడంలేదని కనీసం ఫ్లెక్సీలనైనా తొలగించి పర్యావరణాన్ని కాపాడతారా అంటే అంత సీన్ లేదని కమిషనర్ కు బాధ్యతల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఒక్క ఫ్లెక్సీ కూడా బోడుప్పల్ మున్సిపల్ పరిధిలో వేయాలంటే నాయకులకు భయం పుట్టుకునేది ఎందుకంటే చలాన్ గట్టిగా వేస్తారన్న భయమైనా ఉండేది కానీ మన కమిషనర్ కు అంత టైం ఎక్కడిది.?

# కాప్రా సర్కిల్లో అక్రమ నిర్మాణాల దందా.?

- అధికారులకు డబుల్ జీతాలు - ప్రతి డివిజన్ లో జోరుగా అక్రమ నిర్మాణాలు
- ప్రైవేటు వ్యక్తులతో వసూళ్లు చేపిస్తున్న సెక్షన్ ఆఫీసర్
- టీఎస్ బి పాస్ లో అప్లోడ్ చేసేది లేదు, నోటీసులు ఇచ్చేది లేదు
- చర్యలు తీసుకోవడంలో విఫలమైన ఏసిపి గణేష్







కాప్రా (ప్రశ్న న్యూస్) అక్రమ కట్టడాలకు నిలయంగా మారిన కాప్రా మున్సిపాలిటీ ,అధికారుల నిర్లక్ష్యమో నాయకుల అండదండలో మధ్యవర్తుల చేతివాటామో కానీ మున్సిపల్ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారు అవినీతి అధికారులు. కాప్రా మున్సిపల్ పరిధిలోని కాప్రా,ఏ ఎస్ రావు నగర్,చర్లపల్లి, హౌసింగ్ బోర్డు, నాచారం, మల్లాపూర్ డివిజన్లలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్న పట్టించుకున్న నాధుడే లేడు ఎవరివాటా వారికి వస్తుండడంతో అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవారిస్తున్నారు. స్థానిక కార్పొరేటర్లతో చేతులు కలిపి ఇద్దరూ ఏకమై అవినీతి సొమ్మును వాటాలుగా పంచుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రవేట్ వ్యక్తులను నియమించుకొని వారి ద్వారా సెటిల్ మెంట్లు చేస్తున్నారు అంటే ఎంత తీవ్రస్థాయిలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు అర్థం చేసుకోవచ్చు. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చిన పత్రికలో కథనాలు వచ్చిన టౌన్ ప్లానింగ్ ఏసీపీ కానీ డిప్యూటీ కమిషనర్ కానీ అసలు స్పందించడం లేదు అంటే అధికారుల బాధ్యతారాహిత్యం ఎంత తీవ్రస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చని స్థానికులు ఆరోపిస్తున్నారు అసలు ఉదయం మున్సిపల్ కార్యాలయానికి టైంకు రావలసిన సిబ్బంది,అధికారులు రాకపోవడం ప్రజలకు అందుబాటులో లేకపోవడం అధికార రాజకీయ నాయకుల అండదండలతో రెచ్చిపోతున్నారు.ఇక కొందరైతే మున్సిపల్ కార్యాలయం చుట్టూ చక్కర్లు కొడుతూ అధికారులతో కుమ్మక్కై లక్షల్లో గడిస్తున్నారు ఇదంతా చూస్తూ ప్రజలు అధికారుల తీరుపై బాహాటంగానే అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్, ఉన్నత అధికారులు స్పందించి అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## జోనల్ కమిషనర్ పట్టించుకోరా.?

ఎల్బీనగర్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్న జోనల్ కమిషనర్ స్పందించకపోవడం చూస్తుంటే అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులకు జోనల్ కమిషనర్ సహాయ సహకారాలు పూర్తిగా ఉన్నాయని అందుకోసమే పత్రికల్లో కాదనాలు వచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ఉన్నత అధికారులు కూడా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించి సొమ్ము చేసుకోవడం బీఆర్ఎస్ ప్రభుత్వం లోనే సాధ్యమని ప్రతిపక్ష నాయకులు ఎద్దేవా చేస్తున్నారు.

# మోడీ వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా



న్యూఢిల్లీ, (ప్రశ్న న్యూస్): మోదీ ఇంటి పేరుపై చేసిన వ్యాఖ్యలకు తాను కట్టుబడి ఉన్నానని.. ఈ విషయంలో క్షమాపణలు చెప్పే ప్రసక్తే లేదని కాంగ్రెస్ అగ్రనేత, మాజీ ఎంపీ రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. తప్పు చేయనప్పుడు క్షమాపణలు చెప్పడమంటే న్యాయ పక్రియను అపహాస్యం చేసినట్టే అవుతుందన్నారు. ఈ మేరకు సుప్రీం కోర్టులో బుధవారం ఓ అఫిడవిట్ దాఖలు చేశారు. 2019లో కర్ణాటక ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడుతూ.. 'దొంగలందరి ఇంటి పేరు మోదీ అని ఎందుకు ఉంటుంది' అని వ్యాఖ్యానించారు. దీనిపై బీజేపీ ఎమ్మెల్యే పూర్ణేశ్ మోదీ పరువు నష్టం దావా వేశారు. దీనిపై విచారణ జరిపిన సూరత్ కోర్టు రాహుల్ కు రెండేళ్ల జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే. ఈ తీర్పును రాహుల్ సుప్రీం కోర్టులో సవాల్ చేశారు. ఈ నేపథ్యంలోనే తాజాగా అఫిడవిట్ దాఖలు చేశారు. తాను ఏ తప్పూ చేయలేదని, ఈ కేసు 'అసాధారణమైన కేటగిరి' కిందకు రాదని, తనకు విధించిన రెండేళ్ల జైలు శిక్షపై స్టే విధించాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. 'నేను ఎలాంటి నేరానికీ పాల్పడలేదు. శిక్షార్హమైన నేరం చేయలేదు. క్షమాపణలు చెప్పే తప్పు చేసి ఉంటే ఇప్పటికే చెప్పేవాడిని. ఏ తప్పూ చేయకున్నా క్షమాపణలు చెప్తే అదే పెద్ద శిక్ష అవుతుంది' అని రాహుల్ అఫిడవిట్ లో పేర్కొన్నారు. క్షమాపణ చెప్పడానికి నిరాకరించినందుకు ఫిర్యాదుదారు పూర్ణేశ్ తనను 'అహంకారి' అని పేర్కొన్నట్లు రాహుల్ తెలిపారు. తాను ఏ నేరం చేయలేదని, అయినా ప్రజా ప్రాతినిధ్యం చట్టం కింద క్రిమినల్ నేరం మోపి బలవంతంగా క్షమాపణ చెప్పించాలనుకోవడం న్యాయవ్యవస్థను దుర్వినియోగం చేయడమే అవుతుందన్నారు. సూరత్ కోర్టు తనకు విధించిన జైలు శిక్షను నిలుపుదల చేసి.. ప్రస్తుతం జరుగుతున్న లోక్ సభ సమావేశాల్లో పాల్గొనే అవకాశం కల్పించాలని అఫిడవిట్‌లో కోరారు.

# సికింద్రాబాద్ బరిలో నేను ఉన్నాను

## - నాగులూరి సాయి బాబా

- 10 సంవత్సరాలలో అభివృద్ధి పూర్తిగా కనుమరుగు
- అభివృద్ధి పేరుతో వేలకోట్ల ఆస్తులు పెంచుకున్నారు




సీతాఫలమండి (ప్రశ్న న్యూస్) గత మూడు దశాబ్దాలుగా రాజకీయాల్లో కొనసాగుతున్నప్పటికీ క్రియాశీలక రాజకీయాల్లోకి రావడం ఇదే ప్రథమం అని నాగులూరి సాయిబాబా పేర్కొన్నారు. వర్కింగ్ ప్రెసిండెంట్ అంజన్‌కుమార్‌యాదవ్, డీసీసీ అధ్యక్షుడు అనీల్‌కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో ఇటీవల కాంగ్రెస్‌పార్టీలో చేరానని సికింద్రాబాద్ అసెంబ్లీ బరిలో కాంగ్రెస్ తరుపున పోటీ చేసేందుకు ఉత్సాహంగా ఉన్నానన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలన్న సంకల్పంతో ప్రజల ముందుకు వస్తున్న అన్నారు. గత పది సంవత్సరాలలో సికింద్రాబాద్ నియోజకవర్గం ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని స్థానిక ఎమ్మెల్యే కనీసం జర్నలిస్టుల సమస్యలు కూడా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని పాలకులు మాత్రం వేలకోట్ల అభివృద్ధి వాళ్లకు వాళ్లే చేసుకుని ఆర్థిక శ్రీమంతులు అయ్యారన్నారు.

# డిసి నీ తీరు మారదా.?

- కార్మికులను వేధించడమే ఆనందమా.?
- డీసీ ముకుందరెడ్డికి వ్యతిరేకంగా - పారిశుద్ధ కార్మికుల ధర్నా





కాప్రా (ప్రశ్నన్యూస్) కాప్రా మున్సిపల్ కార్యాలయం ఎదుట పారిశుద్ధ కార్మికుల ధర్నా చేశారు. కాప్రా సర్కిల్ డిప్యూటీ కమీషనర్ ముకుంద రెడ్డి పారిశుద్ధ కార్మికులను వేధింపులకు గురిచేస్తున్నాడని,అసలు తమను మనుషులుగా కూడా గుర్తించడం లేదని, పనిముట్లు సరిగా ఇవ్వకుండా పని వత్తిడికి గురిచేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఉదయం సుమారు రెండు గంటలపాటు మున్సిపల్ కార్యాలయం ఎదుట డిప్యూటీ కమీషనర్ కు వ్యతరేకంగా నినాదాలు చేశారు. తమను వేధిస్తున్న డిసి ముకుందరెడ్డిపై మున్సిపల్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. గతంలో బేగంపేట సర్కిల్ పరిధిలో విధులు నిర్వహించినప్పుడు పూర్తి బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని ఆయన మానసిక స్థితి బాగా లేనందువల్ల కార్మికులను వేధించడం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# హెూం మంత్రి,హెూం శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ లను మర్యాద పూర్వకంగా కలిసిన జై భీమ్ సంస్థల చైర్మెన్ శివ





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన సచివాలయంలో రాష్ట్ర హెూం మంత్రి మహమూద్ అలీని, హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ జితేందర్ ని తమ తమ ఛాంబర్ లో జై భీమ్ సంస్థల చైర్మెన్ బరిగెల శివ మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రికి మొక్కను బహూకరించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పోలీసు శాఖకు అత్యధిక ప్రాధాన్యత నిచ్చారని తెలిపారు. పోలీసు వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చారని వెల్లడించారు. దేశంలోనే తెలంగాణ పోలీసులు మొదటి స్థానంలో ఉన్నారని మంత్రి అన్నారు.అనంతరం హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జైళ్లశాఖ కొత్త డీజీనీ డాక్టర్ జితేందర్ నీ మర్యాద పూర్వకంగా కలిసి బొకేనీ అందచేశారు ఈ కార్యక్రమం లో ఎర్రోళ్ల ప్రవీణ్, ముఖేష్ నాయక్ తదితరులు ఉన్నారు

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588

2లో